


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 119, పేజీలు - 08

గురువారం, ఆగష్టు 29, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## 30 ఏళ్ల క్రితం నిర్మించినా సరే

# హైడ్రా కూల్చేస్తుంది

- జర్నలిస్టులతో సీఎం కీలక సమీక్ష సమావేశం
- హాజరైన ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ విజయ్ కుమార్
- అవినీతి అధికారుల ఖేల్ ఖతమన్న సీఎం
- కొడంగల్ అయినా గజ్వేల్ అయినా ఒక్కటేనని స్పష్టం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైడ్రాకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ మేరకు హైడ్రాను విస్తృత ప్రయోజనాలు ఆశించి ఏర్పాటు చేశామని సిఎం అన్నారు. జర్నలిస్టులతో సచివాలయంలో ఏర్పాటు చేసిన సిఎం సమావేశానికి ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ మేరకు పాత్రికేయులతో సీఎం సంభాషించారు.

### ఎప్పటి నిర్మాణాలైన కూల్చేస్తాం

జలాశయాల్లో అక్రమ నిర్మాణాలు 30 ఏళ్ల క్రితం కట్టినా అవి కూల్చివేయడమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నివాస స్థలాలైనా మినహాయింపు ఉండబోదన్నారు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపైనా విచారణ తప్పక జరిపిస్తామని స్పష్టం చేశారు. విద్యా సంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు సీఎం. మాజీ మంత్రి కేటీఆర్ కి చెందిన జన్వాడ ఫామ్ హౌజ్ కి సంబంధించి సిఎం కీలక సూచనలు చేశారు. సదరు ఫాం హౌజ్ ను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు లీజుకు తీసుకున్నట్లు చెబుతున్నారని, ఆ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్ లో ప్రస్తావించలేదు కనుక అతన్ని ప్రాసిక్యూట్ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అయితే నిర్మాణానికి అనుమతులు అధికారులు మాత్రమే ఇస్తారు కానీ సర్పంచ్ కాదు , ఈ విషయం పదేళ్లు రాష్ట్ర

6లో..

## 12 ఇండస్ట్రియల్ సిటీలు,

# 30 లక్షల ఉద్యోగాలు

**- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలివే**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో సమావేశం అయిన కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించేందుకు అదే సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు ఒక ప్రత్యేక ప్రాజెక్టును ప్రకటించింది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దేశంలోని 10 రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలను నిర్మించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా కొత్తగా 12 ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఈ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీల ద్వారా 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర కేబినెట్ సమావేశం తర్వాత మాట్లాడిన అశ్వినీ వైష్ణవ్ నేషనల్

6లో..

## వ్యక్తిత్వం ఆధారంగానే

# పార్టీలో చేరికలు

**- పార్టీలో చేరికలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**



అమరావతి (ప్రశ్న న్యూస్) కొందరు నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాలని భావిస్తోన్న తరుణంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయ పార్టీని నడపడం కూడా ప్రమాదకరమేనని అన్నారు. అలాంటి పార్టీలో ఉండలేక టీడీపీలోకి రావాలని ఎవరైనా భావిస్తే అలాంటి వారు తమ పదవులు, పార్టీకి రాజీనామా చేస్తేనే టీడీపీలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. పదవులకు రాజీనామా చేసినా.. నేతల వ్యక్తిత్వం ఆధారంగానే పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు. కొందరు నేతల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని.. అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అటు, అందరూ ఎంతగానో ఎదురు చూస్తోన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా కీలక ప్రకటన చేశారు.

### త్వరలోనే పదవుల నియామకం

సరైన స్థానంలో నాయకుడిని నియమించే ప్రక్రియలో భాగంగానే నామినేటెడ్ పదవుల

6లో..

# వర్క్స్ టెండరింగ్, ఎస్ఈబీ రద్దు

**- ఏపీ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు**

- రివర్స్ టెండరింగ్ పాలసీకి స్వస్తి
- కొత్తగా రేషన్ షాపులు ఏర్పాటు ఓకే
- స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రద్దు
- పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో తొలగింపు
- సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

6లో..



# నా పోరాటం ఆగదు

**- హైదరాబాద్ కు చేరుకున్న కవిత**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ మీద విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన కవితకు బీఆర్ఎస్ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి బీఆర్ఎస్ శ్రేణులు

6లో..



## హైడ్రాకు హైకోర్టు

# ఆదేశాలు

- పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యా సంస్థలకు హైడ్రా నోటీసులు
- హైకోర్టును ఆశ్రయించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి
- కూల్చివేతలపై స్టే విధించిన హైకోర్టు ధర్మాసనం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో అగ్రెస్సివ్‌గా చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతల పర్వంలో ప్రస్తుతం పలువురు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు సంబంధించిన విద్యాసంస్థలపై హైడ్రా దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన విద్యా సంస్థలు కూడా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించారంటూ హైడ్రా నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హైడ్రా నోటీసులపై పల్లా రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు భారీ ఊరట లభించింది. తమ విద్యా సంస్థలను కూల్చేయొద్దని పల్లా రాజేశ్వర్ రెడ్డి

6లో..

## తెలంగాణ తల్లి విగ్రహం

# ఏర్పాటుకు భూమిపూజ

**- డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసేలా పనులు**

- రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు
- భూమి పూజ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- గత పాలకులు పదేళ్లుగా తెలంగాణ తల్లిని మరుగున పడేశారని ఆవేదన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా

6లో..



## ఏ నాగరిక సమాజమూ

# సహించని దారుణం అది

**- కోల్‌కతా ఘటనపై రాష్ట్రపతి అసహనం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కోల్‌కతా హత్యాచార ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారి స్పందించారు. దాదాపు 20 రోజుల తరవాత ఓ స్టేట్‌మెంట్ విడుదల చేశారు. ఈ వార్త తెలియగానే ఎంతో ఆందోళన చెందానని వెల్లడించారు. ఏ నాగరిక సమాజమూ ఇంత దారుణమైన హింసను ఉపేక్షించదని తేల్చి చెప్పారు. ఇక్కడితో ఇలాంటి అమానుషాలకు

6లో..

# పోలవరంపై కేంద్రం గుడ్ న్యూస్

**- స్వాగతించిన చంద్రబాబు**

6లో..



## జన్వాడ ఫాంహౌస్ వద్ద

# మరోసారి అధికారుల సర్వే

**- నాలాను ఆక్రమించారా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలోని ఫాంహౌస్ వద్ద రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా మరోసారి సర్వే చేపట్టారు. ఆర్ఐ తేజ, మండల సర్వేయర్ సాయితేజ సహా ఇరిగేషన్ శాఖకు చెందిన ఆరుగురు సభ్యుల బృందం నక్ష, డీజీపీఎస్ యంత్రాలతో సర్వే కొనసాగిస్తోంది. జన్వాడ ఫాంహౌస్ పక్క నుంచి ఫిరంగి నాలా (బుల్కాపూర్ కత్వా) ప్రవహిస్తోంది. నాలాలో ఫాంహౌస్ ప్రహరీగోడ, గేటు నిర్మించారని ఆరోపణలున్నాయి. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు సర్వే నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. కాగా, ఇటీవలే ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు జన్వాడ ఫాంహౌస్‌ను పరిశీలించి కొలతలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే జన్వాడ ఫాంహౌస్ ను కూల్చొద్దంటూ హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్నిహితుడు ప్రదీప్ రెడ్డి. అయితే, సిటీలో చెరువుల కబ్జా, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రూల్స్ ప్రకారమే వెళ్లాలని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామం సర్వే నెంబర్ 311 (311/7)లో

6లో..

# విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలి

**నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు**

**మండల స్థాయి క్రీడోత్సవాల ప్రారంభోత్సవంలో**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్)క్రీడా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలను నిర్మిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలను పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో అయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రీడోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థి క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలను నిర్మిస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాధికారి రాథోడ్, అఫ్జల్, వెంకటేష్, ప్రమోద్ గౌడ్, మల్లారెడ్డి, శ్రీపాల్ రెడ్డి,క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.?

# వ్యర్థ జలాలు తాగి 18 గేదెలు మృతి

**వ్యర్థ జలాలను విడుదల చేస్తున్న పరిశ్రమలపై చర్యలకు**

**బిఆర్ఎస్ నేతల డిమాండ్**



పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్) జిన్నారం మండల పరిధిలోని కిష్టయ్యపల్లి గ్రామంలో (కాలుష్య వ్యర్థ జలాలు తాగి 18 పాడి గేదెలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పాడి గేదెలు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు బాధితుడు బశెట్టి సంతోష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి రసాయన వ్యర్థ జలాలను విడుదల చేసి గేదెల మృతికి కారణమైన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి,ఆదర్శ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,ప్రకాష్ చారి,తొంట అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయికోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ డి ఏ కూటమి కలిపి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



పోలవరం (ప్రశ్న న్యూస్ )బలవంతపు మత మార్పిడి ని అరికట్టి దేవాలయాలను కాపాడే విధంగా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదములు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి అన్నారుబుధవారం పోలవరం ఏటిగట్టు 4 రోడ్ల సెంటర్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్ డి ఏ కూటమి నాయకులతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎన్ డి ఏ కూటమి నాయకులు మాట్లాడుతూ దేవాలయాల్లో అర్చకులకు, నాయి భ్రహ్మణులకు గౌరవ వేతనం పెంచడంఆక్రమించిన భూములు తిరిగి దేవాలయాలకు అప్పగించే విధంగా చేయడం చాలా సంతోషం అన్నారుముఖ్యంగా వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణదివాస్ నిర్వహించడం వంటి నిర్ణయాలు తీసుకొని అన్ని మతాలు సమానం అనే విధంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య నాయకులు నాలం గాంధీ, బీజేపీ మండల అధ్యక్షులు కామిశెట్టి నాగరాజుబీజేపీ సీనియర్ నాయకులు కరిబండి నాగరాజు, జనసేన నాయకులు కొనతాల ప్రసాద్ తెలంగంశెట్టి రాము, ఏ విసిద్దన రాంబాబుటీడీపీ నాయకులు పోతుల శ్రీనుజల్లేపల్లి నరసింహామూర్తి,నల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్ స్టాండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**శింగనమల** శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ అవరణమును శింగనమల శాసనసభ సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఉపయోగానికి నోచుకోకుండా నిరుపయోగంగా మారిపోయిన శింగనమల ఆర్టీసీ బస్టాండు. వ్యవసాయ పరికరాలు తమకు అందలేదని రైతులు బండారు శ్రావణి శ్రీ కి చెప్పారు. -వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించి గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన వ్యవసాయ పరికరాలైన ఆయిల్ ఇంజన్లు 14, డ్రిప్ స్లింకర్లు, పైపులు 2400, రెయిన్ గన్నులు 8, మోటార్లు 294 ఎమయ్యాయని వాటికి సంబంధించిన పూర్తి వివరాలను తనకు అందించాలని అధికారులను ఆయె ఆదేశించారు. వాటితో పాటు రోడ్డుపైన నిల్వ ఉన్న కాలువలోని మురుగు నీటిని చూసి పంచాయతీ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే ఆ మురుగు నీటిని సారిగా కాలువలోకి వెళ్ళేటట్టుగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**సీఎం చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి తో**

# పోలవరం నిధులు గ్రీన్ సిగ్నల్



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి మరొక కీలక పరిణామం పోలవరం క్యాబినెట్ కేంద్రం మొదటి దిశగా నిర్మాణానికి అవసరమైన 12,500 కోట్లు రూపాయలు ప్రతి మెద ఆమోదం తెలపాలని ఇప్పుడే కేంద్రం ముఖ్యలను చంద్రబాబు ఇతర రాష్ట్రాల్లో ముఖ్య కోరారు 12,500 కోట్లు ప్రతిపాదనకు ఇప్పుడే పబ్లిక్ , ఇన్స్టుమెంట్ బోర్డు ఆమేదం తెలిపింది తాజాగా కేంద్ర క్యాబేట్ మొదటి దశగా ప్యాకేజీ ఆమోదం తెలిపింది పోలవరం పనులు వేగంగ జరగనుంది కేంద్రం క్యాబినెట్ ప్రధానమంత్రి మోడీ సమావేశం మేరకు నిర్ణయం తీసుకున్నారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని జాతీయ ప్రాజెక్టు ఇచ్చిన తర్వాత ఆరోజు 2014 అంచనాల ప్రకారం ప్రాజెక్ట్ నిర్మాణాని అయ్యాక నిర్ణయించింది దాంట్లో భాగంగా గతంలో కొంత అమౌంట్ అయ్యే ఖర్చు కేంద్రం ఆ తర్వాత పరిణామాలు కానీ పునరావాసం పనులకు ఆమోదించి ఇప్పుడు వరకు నిధులు ఫోను 12,500 కోట్లు ఏదైతే నిధులు ఉన్నాయో వాటిని విడుదల చేయాలని కోరారు.

# కాకతీయ నగర్ కాలనీలో మోడల్ థీమ్ పార్క్

**బస్తీ దర్శన్ లో కార్పొరేటర్ పుష్పనగేష్**



రామచంద్రాపురం (ప్రశ్నన్యూస్) బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో థీమ్ పార్క్ ఏర్పాటుకు కాలనీ వాసులతో అధికారులతో చర్చించి సొసైటీ కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో పార్కు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్,గార్డెన్,ప్లే ఆపరేటర్,ఫౌంటెన్,ప్లే ఏరియా,ఆధునిక కాంపౌండ్ వాల్ వంటి వసతులతో కూడిన మోడల్ థీమ్ పార్క్ నిర్మించడానికి కావాల్సిన బడ్జెట్ కొరకు ఉన్నత అధికారులతో చర్చించి, ప్రభుత్వం జిహెచ్ఎంసి,స్థానిక మంత్రులు,ఎమ్మెల్యేల సహకారంతో నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. పార్కు ఏర్పాటయితే చుట్టు ప్రక్కల కాలనీ వాసులకు ఒక ఆహ్లాదకరమైన ప్రదేశంగా ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం కాలనీలో ఉన్న టీచర్స్ అపార్ట్మెంట్ ముందు, రోడ్ నెంబర్ 5నుంచి సర్దార్ వల్లభాయ్ విగ్రహం వరకు ఉన్న ప్రధాన డ్రైనేజీ సమస్యల గురించి చర్చించి, నిధుల మంజూరుకు జలమండలి ఎండీకి వినతపత్రం ఇచ్చారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కాకతీయ నగర్ కాలనీ నుండి మెయిన్ రోడ్డు వరకు సర్వీస్ రోడ్డు కోసం అధికారులతో చర్చిస్తానని పుష్పనగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షుడు అమృత్ సాగర్, నరేంద్ర బాబు ,ప్రభాకర్ రెడ్డి ,ప్రవీణ్, సోను గౌడ్, రమేష్ బాబు, వెంకట్రావు, శేషాద్రి ,బసవరాజ్, కృష్ణారెడ్డి, మునిందర్, పాండురంగం ,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం(ప్రశ్న న్యూస్) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వివిధ సమస్యలతో ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంబంధిత బాధితులకు అందజేసారు.

## ముఠా గోపాలన్న నిండు నూరేళ్లు జీవించాలి: కేటీఆర్



ముషీరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసన సభ్యుడు ముఠా గోపాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ , ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు సేవ చేస్తున్న ముఠా గోపాల్ అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ, ముఠా నరేష్, ముచ్చుకుర్తి ప్రభాకర్ రాకేష్ శంకర్ ముదిరాజ్ దీన్ దయాల్ రెడ్డి నర్సింగ్ రావు సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

# మెట్రో పార్కింగ్ చార్జీల వసూళ్లు ఆపాలి

**యువజన సంఘాల డిమాండ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్ళను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టి సంస్థలు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్, పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ లు డిమాండ్ చేశారు. బుధవారం యువజన సంఘాల సమావేశం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదే అని వారు అన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 29న నాగోల్ మెట్రో పార్కింగ్ వద్ద సంతకాల సేకరణ, 30 న మియాపూర్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులచే సంతకాల సేకరణ చేస్తామని, అనంతరం మెట్రో ఎం.డి కి వినతి పత్రం ఇచ్చి, సమస్యను వివరిస్తామన్నారు. అయినా వసూళ్ల పై వెనక్కి తగ్గక పోతే.. సెప్టెంబర్ 1న చలో నాగోల్ మెట్రో స్టేషన్ పిలుపునిచ్చి ఆందోళన చేస్తామని వాళ్లు తెలిపారు.ఇకనైనా మెట్రో సంస్థ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని వాళ్లు కోరారు. ఈ సమావేశంలో మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్ (ఏ.ఐ.వై.ఎఫ్), ఎం. రవి కుమార్, బి. ఎస్ కృష్ణ, మనోహర్ (పి.వై.ఎల్), జావిద్, హాష్మీ (డి.వై.ఎఫ్.ఐ), నాయకులు పాల్గొన్నారు.

# రౌడీ షీట్స్ ను పునః పరిశీలించాలి

**గంజాయి తరలించిన లేదా అమ్మిన వారిపై హిస్టరీ షీట్ నమోదు చేయాలి**

**నిఘా వ్యవస్థను బలోపేతం చేసాం పట్టు బడితే క్రిమినల్ కేసులు నమోదు**

**చేస్తా ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి జిల్లా ఎస్పీ శబరిష్**



ములుగు(ప్రశ్న న్యూస్ )జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శబరిష్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.గత నెలతో పోలిస్తే పరిష్కరించబడిన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దొంగతనాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చాలని ఇప్పటికే చాలా చోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని నేర పరిశోధన నేర నిరూపణలో సీసీటీవీలో పాత్ర చాలా ప్రాముఖ్యం కలిగి ఉన్నదని ఎస్పీ తెలియజేశారు. రౌడీషీటర్ గా నమోదయి తన తప్పును తెలుసుకొని గత కొన్ని సంవత్సరాలుగా మంచి ప్రవర్తనను కలిగి ఉన్న రౌడీ షీట్లపై పునః పరిశీలించాలని గంజాయి తరలించిన అమ్మిన వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని గంజాయి తరలించే లేదా అమ్మే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేసామని పట్టుబడిన వారిపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బి గితే ఐపీఎస్ ఏఎస్పీ ఏటూర్ నాగారం శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అదనపు ఎస్పీ సదానందం డీఎస్పీ ములుగు రవీందర్ డిఎస్పి డిసిఆర్బి రాములు సీఐ ములుగు శంకర్ సిఐ పస్రా రవీందర్ సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ సిఐ వెంకటాపురం కుమార్ ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటాపూర్ సతీష్ ఎస్సై వస్త్ర కమలాకర్ ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి ఎస్సై ఏటూర్ నాగారం తాజుద్దీన్ ఎస్సై మంగపేట టీవీ సూరి ఎస్సై వాజేడు హరీష్ ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్ ఎస్సై వెంకటాపురం తిరుపతి ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్ డిసిఆర్బి ఎస్ఐ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో లెని కెనరా బ్యాంక్ సిబ్బంది రేపు మాపు అంటూ దాటవేస్తున్న వైనం




**ఏటూరునాగారం(ప్రశ్న న్యూస్)** మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ లో గథ 15 రోజులుగా రేపు మాపు అంటు ఇదే మాట చెపుతూ మాట దాటవేస్తున్నారంటూ కెనరా బ్యాంక్ గోల్డ్ లోన్ ఖాతాదారులు, క్రాప్ లోన్ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ఏటూరునాగారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఏటూరునాగారం కెనరా బ్యాంక్ గోల్డ్ లోన్, క్రాప్ లోన్ ఖాతాదారులు, రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత 15 రోజులుగా కెనరా బ్యాంక్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని ఎప్పుడు వెళ్లిన బ్యాంక్ సిబ్బంది అందుబాటులో లేరంటూ, రేపు రండి అనీ ప్రతి రోజు అదే మాట కెనరా బ్యాంక్ వారు చెపుతున్నారని కెనరా బ్యాంక్ గోల్డ్ లోన్ ఖాతాదారులు, క్రాప్ లోన్ ఖాతా దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లోన్ లో పెట్టిన గోల్డ్ విడిపించడానికి వస్తే నగదు కట్టించుకోని బంగారం ఇవ్వకుండా వారం రోజులుగా తిప్పుతున్నారని ఖాతాదారులు వాపోతున్నారు. కాగా బుదవారం రోజున ఇదే క్రమంలో బ్యాంక్ కు వెళ్లిన గోల్డ్ లోన్ ఖాతాదారులకు, క్రాప్ లోన్ ఖాతాదారులకు సిబ్బంది లేరూ రేపు రండి అనే మాట ఎదురవడంతో బ్యాంక్ ముందు ఆందోళన చేపట్టారు.కెనరా బ్యాంక్ లో తమ బంగారం సురక్షితంగా ఉందా అని గోల్డ్ లోన్ ఖాతాదారులు అనుమానం వ్యక్త పరుస్తున్నారు. గత కొంత కాలం క్రితం మంగపేట మండల పరిదిలోని బ్యాంక్లో ఇదే తరహాలో గోల్డ్ లోన్ బాధితులు తమ బంగారం కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాగా ఇప్పుడు ఏటూరునాగారం మండల పరిదిలో ఇదే తరహాలో బ్యాంక్ నుండి సమస్య ఎదురవుతుండడంతో గోల్డ్ ఖాతాదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ విషయమై బ్యాంకు ఖాతాదారులు మరియు పత్రిక విలేకరులు అడగగా కెనరా బ్యాంక్ మేనేజర్ ను సంప్రందించే ప్రయత్నం చేయగా బ్యాంక్ మేనేజర్ అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనకెనరా బాంక్ ఏటూరునాగారం కు బ్యాంక్

# శ్రీశైలం దేవస్థానం లో సమీక్షా సమావేశం నిర్వహించిన ఈఓ పెద్ది రాజు

- ఆగస్టు 29 జరిగే స్వర్ణరథోత్సవానికి విస్తృత ఏర్పాట్లు
- ఆగస్టు 30న జరిగే సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు సన్నాహాలు
- క్షేత్రపవిత్రత కాపాడేందుకు మరిన్ని చర్యలు
- భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి

**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** వివిధ పాలనాంశాలకు సంబంధించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, సీనియర్ వేదపండితులు, అధ్యాపక, తదితర సిబ్బంది ఈ సమీక్షా సమావేశములో పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశములో స్వర్ణరథోత్సవ ఏర్పాట్లు, సామూహికవరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వినాయక నిమజ్జన సమయములో ఉండే భక్తులరద్దీకనుగుణంగా చేపట్టవలసిన చర్యలు మొదలైన అంశాల గురించి కార్యనిర్వహణాధికారి సమీక్షించారు.



### స్వర్ణరథోత్సవ ఏర్పాట్లు :

సమావేశంలో ముందుగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ ఆరుద్రా నక్షత్రం సందర్భంగా ఆగస్టు 29 ఉదయం నిర్వహించే స్వర్ణరథోత్సవానికి అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని ఆయా విభాగాలను ఆదేశించారు.ఆలయం, ఇంజనీరింగు, భద్రతా మొదలైన విభాగాలన్నీ పరస్పర సమన్వయముతో రథోత్సవ ఏర్పాట్లపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా స్వర్ణ రథోత్సవములో కోలాటం, చెక్కభజనలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల అధికారిని ఆదేశించారు.అదేవిధంగా స్వర్ణరథానికి తగినంతగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు.ముఖ్యంగా స్వర్ణరథోత్సవానికి భద్రతా చర్యలన్నీ పకడ్బందీగా ఉండాలన్నారు.

### - సామూహిక వరలక్ష్మి వ్రత ఏర్పట్లు:

ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న సామూహిక వరలక్ష్మీ వ్రతాల నిర్వహణకు కూడా ఆయా ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.
ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో ప్రత్యేకంగా చెంచు మహిళలు పాల్గొనే వీలు కల్పించడం జరిగిందని పేర్కొంటూ వ్రతాలలో అధిక సంఖ్యలో గిరిజన చెంచు భక్తులు పాల్గొనే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆలయం మరియు ప్రజాసంబంధాల విభాగాలను ఆదేశించారు. చెంచు మహిళలను ఎంపిక చేయడంలో స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలన్నారు. అదేవిధంగా ఈ వ్రతములో చెంచు భక్తులతో పాటు ఇతర భక్తులను కూడా అనుమతించడం జరుగుతుందన్నారు. శ్రావణ రెండవ శుక్రవారం జరిపిన వరలక్ష్మీవ్రతాలలో అందజేసినట్లుగానే నాల్గవ వారములో కూడా వ్రతములో పాల్గొనవారందరికీ శేషవస్త్రాలుగా చీర, రవిక వస్త్రము, పూలు, గాజులు, మూడు రకాల ప్రసాదాలు, శ్రీశైలప్రభ మాసపత్రిక తులసీ మొక్కలను అందజేయనున్నారు. అదేవిధంగా వ్రతములో పాల్గొన్నవారందరికీ శ్రీస్వామివారి దర్శనం కల్పించాలన్నారు. అన్నప్రసాదవితరణలో వ్రతాన్ని ఆచరించుకున్న వారందరికీ భోజన ప్రసాదాలను అందజేయాలన్నారు. వ్రతానికి వచ్చే భక్తులందరికీ మంచినీరు తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా వరలక్ష్మీ వ్రత నిర్వహణలో సమయపాలనను పాటించాలని ఆదేశించారు.

### భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి:

ఈ సమీక్షా సమావేశంలో భద్రతా ఏర్పాట్లపై తీసుకోవలసిన మరిన్ని చర్యల పట్ల కార్యనిర్వహణాధికారి తగు దిశానిర్దేశం చేశారు. ఈ విషయమై మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రాన్ని ప్రతీరోజు కూడా వేలాది సంఖ్యలో భక్తులు సందర్శించడం జరుగుతోందని, అందుకే క్షేత్ర భద్రత అనేది ఎంతో ప్రాముఖ్యత గల అంశమన్నారు. ఈ కారణంగా భద్రతా సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు.ముఖ్యంగా క్షేత్రపవిత్రతను కాపాడడంలో కూడా భద్రతా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. క్షేత్ర పరిధిలో రాష్ట్ర దేవదాయధర్మదాయ చట్టాన్ని అమలు చేసే విషయాన్ని సంబంధించి పలు అంశాలను



కార్యనిర్వహణాధికారివారు సమావేశంలో వివరించారు. దేవదాయచట్టాన్ని అనుసరించి క్షేత్రపరిధిలోకి నిషేధిత వస్తువులైన ధూమపాన సంబంధి వస్తువులు, మత్తు పానీయాలు మొదలైనవాటిని అనుమతించకుండా ఉండేందుకు టోల్ గేట్ వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తూ సిబ్బంది పూర్తి అప్రమత్తతో మెలగాలన్నారు. అదేవిధంగా క్షేత్రములో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు, అవాంఛనీయ సంఘటనలు నిరోధించేందుకు భద్రతా విభాగం ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతుండాలన్నారు.ఈ విషయమై స్థానిక పోలీస్ శాఖ పూర్తి సహకారాలు అందించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి సూచించారు.ఇప్పటికే దేవదాయచట్టాన్ని అనుసరించి క్షేత్రపరిధిలో పొగత్రాగడం, మద్యపానం, మాంసాహారం పూర్తిగా నిషేధించినట్లుగాను, ఉల్లఘించినవారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడుతున్నట్లుగా తెలియజేస్తూ పలుచోట్ల బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.క్షేత్రములో వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగు, రద్దీక్రమబద్ధీకరణ, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల కౌంటర్ల రద్దీ క్రమబద్ధీకరణ మొదలైన అంశాలకు సంబంధించి భద్రతా విభాగం తగు ముందస్తు కార్యాచరణతో రోజువారిగా సమీక్షను నిర్వహించుకోవాలన్నారు. ఆయా భద్రతా విధుల నిర్వహణ పట్ల సిబ్బందిలో తగు అవగాహన కల్పించేందుకు భద్రతా విభాగం అధికారులు తగు చర్యలను కూడా చేపడుతుండాలన్నారు. ఈ విషయమై భద్రతా సిబ్బందికి తగు శిక్షణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలన్నారు.ఇంకా మాట్లాడుతూ వినాయకచవితి పర్వదినం తరువాత మూడవ రోజు నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కృష్ణానదిలో వినాయక నిమజ్జనం చేసేందుకు వస్తుండడంతో భక్తులరద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ విషయమై ఆలయ వేళలు, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, రద్దీక్రమబద్ధీకరణ, ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, అన్నప్రసాదవితరణ తదితర అంశాలకు సంబంధించి అన్ని విభాగాలు కూడా తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అవసరం మేరకు ఆ రోజులలో మరిన్ని అదనపు ప్రసాదాల విక్రయకేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రసాదాల విక్రయ విభాగాన్ని ఆదేశించారు.

# మండల కేంద్రంలో ఘనంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- మూడు రోజులపాటు కన్నుల పండుగలా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించిన ప్రబోధా సేవా సమితి సభ్యులు
- ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

**తుగ్గలి** తుగ్గలి నందు మూడు రోజులపాటు ప్రబోధా సేవా సమితి సభ్యులు నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం రోజున ఘనంగా ముగిసాయి.సోమవారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రారంభమైన వేడుకలు బుధవారం రోజున గ్రామ ఊరేగింపుతో ముగిశాయి.ప్రబోధానంద సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండుగలా జరిగాయి.మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా వేకో జామున మరియు సంధ్యా వేళ సమయాలలో శ్రీకృష్ణునికి ప్రతిరోజు పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.తుగ్గలి తహసిల్దార్ నాగరాజు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి,వీఆర్వోలు రహిమాన్,నాగేంద్ర,రామలింగప్ప తదితరులు పాల్గొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.అనంతరం ప్రబోధ సేవా సమితి సభ్యులు త్రిమత ఏకైక గురువు,ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శతాధిక గ్రంథకర్త,ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత,సంచలనాత్మక రచయిత,త్రైత సిద్ధాంత ఆధికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన గ్రంధాన్ని తహసిల్దార్ నాగరాజుకు అందజేశారు.చివరి రోజైన బుధవారం రోజున ప్రబోధ సేవా సమితి సభ్యులు శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సాయంకాలం 3 గంటల నుండి శ్రీకృష్ణుని పల్లకికు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను వివరిస్తూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శ్రీకృష్ణుని ప్రతిమను పల్లకిలో ఉంచి గ్రామపురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని వారు ఘనంగా నిర్వహించారు.ఈ ఊరేగింపు కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు,ప్రబోధ సేవా సమితి సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి గుత్తి కమిటీ సభ్యులు,తుగ్గలి మండల కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలలో రాణించాలి



చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడా పోటీలు ప్రారంభించి కాసేపు పిల్లలతో తో కలిసి కబడ్డీ ఆడి వారిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం, దృఢంగా ఏర్పడుతాయని వివరించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్రీడల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారని ఎలాంటి వసతులు కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి అధ్యక్షతన ఎస్జిఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, ఎస్జిఎఫ్ జోనల్ సెక్రటరీ అవదాని మాధురి ఆధ్వర్యంలో ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో నాలుగు మండలలు మంథని, ముత్తారం రామగిరి కమాన్పూర్ నుండి జిల్లా పరిషత్ మండల పరిషత్ కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాలు, మైనారిటీ, గురుకుల పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల తరుపున 20 టీములు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు, హై స్కూల్ హెచ్ఎం సురేష్ కుమార్, వివిధ మండలాల ఉపాధ్యాయులు పిడీలు, పీఈటిలు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు సమాచారం

**జగిత్యాల** పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లకు ఆగస్టు 2024 మాసపు ప్రభుత్వం చెల్లించే పెన్షన్ వివరాలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆగస్టు 2024 మాస పెన్షన్లు తేది 2-9-2024 నాడు జమ అవుతాయని,జమ అయిన పెన్షన్ లో దిగువ విషయాలు కలసి వుంటాయని పేర్కొన్నారు. (1) పి ఆర్ సి బకాయిల ముప్పై రెండవ కిస్తు (32/36) కలిపి వస్తుంది. (2) ఇంటీరియం రిలీఫ్ 5 శాతం అక్టోబర్ 2023 నుండి నగదు గా జమ అవుతుంది. (3) డి ఆర్ బకాయిల పద్నాలుగవ కిస్తు (14/17) ఈ పెన్షన్ లో కలిపి వస్తుంది. (4) మెడికల్ అలవెన్స్ ?600/ జమ అవుతుంది. (5) వార్షిక పెన్షన్ ?7,50,000/ ఆ పైన పొందే పెన్షనర్లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్నును మార్చి 2024 నుండి ప్రతి నెలా 12 నెలల వరకు (ఫిబ్రవరి 2025 వరకు) న్యూ ట్యాక్స్ రెజిమ్ (కొత్త పద్ధతి) లో మినహాయిస్తున్నారని,. ఆ మేరకు పెన్షన్ తగ్గే అవకాశం ఉంటుందన్నారు.

పి ఆర్ సి బకాయిలు ఇంకో నాలుగు నెలలలో,డి ఆర్ బకాయిలు ఇంకో మూడు నెలలలో పూర్తి అవుతాయని, ఆ తదుపరి ఆ మేరకు పెన్షన్ తగ్గుతుందని హరి అశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

# హైడ్రా వ్యవస్థను అన్ని జిల్లాలకు, పట్టణాలకు విస్తరింపజేయాలి

- విజయవంతం అయితే సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు
- సామాజిక ఉద్యమకారుడిగా ప్రభుత్వ భూముల పరిరక్షణలో మరణం అంచులదాకా వెళ్లి వచ్చాను
- చట్ట వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి
- జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య విజ్ఞప్తి
- త్వరలో 33 జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సీఎంకు సంఘీభావం



ములుగు(ప్రశ్న న్యూస్) చెరువులు,కుంటల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు, పూర్తి మద్దతు తెలుపుతున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. ఈ వ్యవస్థను జిల్లాలోని అన్ని పట్టణ కేంద్రాలకు విస్తరింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగరాల అస్తవ్యస్త నిర్మాణంతో చెరువులు, నాళాలలో వెలసిన అక్రమ నిర్మాణాల వల్ల నగర పర్యావరణ వ్యవస్థను ధ్వంసం చేయడం ద్వారా వరదలు వంటి పెను విపత్తులకు కారణమవుతుందని అన్నారు. రాష్ట్రంలో చాలాచోట్ల చెరువులు, కుంటలు, నాళాలు అక్రమణలకు గురయ్యాయని ఈ అక్రమణలకు అడ్డుకట్ట వేయాలంటే హైడ్రా లాంటి స్వతంత్ర వ్యవస్థ రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు విస్తరింపజేయాలని అన్నారు. చట్ట వ్యతిరేకంగా అనుమతులు ఇచ్చిన అధికారులను వాటి వెనుక ఉన్న రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా తాను మరణం అంచుల దాకా వెళ్లి వచ్చానని, దేవుడి దయతో బతికానని అన్నారు. చెరువులను కాపాడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సంకల్పం చాలా గొప్పదని విజయవంతం అయితే చరిత్రలో నిలుస్తారని అన్నారు. వారి సంకల్పం పూర్తి కావాలని ఆకాంక్షించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కి మద్దతు తెలియజేస్తూ త్వరలో 33 జిల్లా కమిటీల సంఘీభావ తీర్మానాలు పంపిస్తామని చెప్పారు. రాజకీయ నాయకులు, అధికారులు, కార్పొరేట్ శక్తుల ఒత్తిళ్లకు లొంగవద్దని, తీసుకున్న సంకల్పాన్ని,నిర్ణయాన్ని పూర్తిగా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు, అధికార యంత్రంగానికి మొగుళ్ల పెద్దయ్య విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎయిర్ ఇండియా విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ టర్నేషనల్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం అత్యవసర ల్యాండింగ్ అయ్యింది. కేరళలోని కొచ్చిన్ విమానాశ్రయం నుంచి దేశ రాజధాని ఢిల్లీకి వెళ్తుండగా మెడికల్ ఎమర్జెన్సీ అవసరం పడినట్లు తెలుస్తోంది. విమానంలో ప్రయాణిస్తున్న ఓ మహిళ ఉన్నట్లుండి తీవ్ర అస్వస్థకు గురవ్వడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీంతో వెంటనే ఎయిర్ ఇండియా విమానాన్ని శంషాబాద్ ఎయిర్ పోర్టులో అత్యవసర ల్యాండింగ్ చేశారు.అనంతరం సిబ్బంది సాయంతో అంబులెన్సులో మహిళను శంషాబాద్ అపోలో ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే మార్గంమధ్యలో ఆ మహిళా ప్రయాణికురాలు మరణించినట్లు సమాచారం. ఆమెను పరీక్షించిన అపోలో వైద్యులు ఈ విషయాన్ని ధృవీకరించారు. ఇదిలాఉండగా, మహిళా ప్రయాణికురాలి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఆదిలాబాద్** ఇంద్రవెల్లి మండలంలోని సాలెగూడ శివారులో గిరిజన రైతులు పండిస్తున్న గంజాయి పంటను పోలీసులు గుర్తించారు.

ఇంద్రవెల్లి ఎస్సై సునీల్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నైతం జ్యోతిరామ్, నైతం మంతులు తమ చేనులో పత్తి పంట మధ్యలో 50 గంజాయి మొక్కలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**జగిత్యాల** ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలనిప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఆయన ఆయన సతీమణి కాంతకుమారి కోరారు. గురువారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ తెలంగాణ భవన మరియు కార్మిక సంక్షేమ మండలి వారి సౌజన్యంతో ధర్మపురి నియోజకవర్గం లోనివెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయన సతీమణి కాంత కుమారి తో కలిసి ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవన మరియు కార్మిక సంక్షేమ మండలి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రతి ఒక్క మహిళవినియోగించుకుని,ఆర్థికంగా ఎదగాలన్నారు.మహిళా సోదరీమణులు నన్ను కలిసికుట్టుమిషన్ శిక్షణ గదికి అద్దె చెల్లించే విషయంలో కొంత ఇబ్బంది ఉందని తెలపడం జరిగిం దని, వెంటనే,గదికి సంబంధించిన అద్దె నేనే స్వయంగా చెల్లించి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు.శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్స్ తో పాటు కుట్టు మిషన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని,ఇప్పుడు 28 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,మరో విడతలో మరికొంత మందికి శిక్షణ ఇస్తామని,శిక్షణ విషయంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సంధర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో కారు..వ్యక్తి గల్లంతు

**గన్నవరం** గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఏలూరు కాలువలో టవేరా కారును స్థానికులు గుర్తించారు. కారుతోపాటు ఏలూరు కాలువలో ప్రమాదవశాత్తు గలంతైన వ్యక్తి కంకిపాడు మండలం మారేడు మాక గ్రామానికి చెందిన గుడిసె రాజేష్ (36)గా గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున సుమారు 2:00 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గల్లంతయిన గుడిసె రాజేష్ భార్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. గుడిసె రాజేష్ భార్య అనూష ఫిర్యాదు మేరకు పోలీసులు, ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశం వద్దకు కుటుంబ సభ్యులు చేరుకుని రాజేష్ ఆచూకీ కోసం కన్నీరు మున్నూరు అవుతున్నారు.

# పోలవరానికి నిధుల వరద

## - ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

**న్యూఢిల్లీ :** పోలవరం ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. చంద్రబాబునాయుడు పలుమార్లు ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రులతో జరిపిన చర్చల ఫలితంగా.. పెండింగ్ నిధులతో పాటు రూ. 12500 కోట్లను విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది2014 -19 మధ్య పరుగులు పెట్టిన పోలవరం ప్రాజెక్టు తర్వాత ఆగిపోయింది. ఐదేళ్ల సమయం వృధా అయింది. రివర్స్ టెండర్లకు వెళ్లి కాంట్రాక్టర్లను మార్చడంతో పనులు ఆగిపోయాయి. గైడ్ బండ్ కుంగిపోయింది. డయాఫ్రంవాల్ కూడా దెబ్బతిన్నది. చంద్రబాబు మళ్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలవరాన్ని ఎలా గట్టెక్కించాలా అన్నదనిపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఉన్నతాధికారులతో అంచనాలు వేశారు. తర్వాత పలుమార్లు కేంద్రాన్ని కలిసి ప్రాజెక్టు స్థితిగతులపై వివరించారు. డీపీఆర్‌ను ఆమోదించాలని.. తక్షణం పనుల కొనసాగింపులకు రూ. 12500 కోట్లను విడుదల చేయడంతో పాటు పాత బిల్లులు రీఎంబర్స్ చేయాలని కోరారు. కేంద్రం తాజా కేబినెట్ భేటీలో ఆ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం .. జాతీయ హోదా ఇచ్చింది. సాధారణంగా జాతీయ హోదా ప్రాజెక్టుల్లో 90 శాతం కేంద్రం.. పది శాతం రాష్ట్రం పెట్టుకుంటాయి. అయితే తర్వాత ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా ఆ పది శాతం కూడా తామే పెట్టుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది. ఈ మేరకు ముందుగా ప్రభుత్వం పనులు చేయించి బిల్లులు పెడితే.. కేంద్రం మంజూరు చేస్తూ వస్తోంది. గత ఐదేళ్లుగా ఈ బిల్లింగ్ సైకిల్ గాడి తప్పింది. పనులేమీ చేయకపోవడంతో పెద్దగా బిల్లులు రావాల్సిన అవసరం లేకపోయింది.అయితే ఇప్పుడు ప్రాజెక్టును గాడిన పెట్టాలనుకున్న చంద్రబాబు.. పలుమార్లు కేంద్ర మంత్రులని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రధాన మంత్రి కార్యాయం ఆదేశాల మేరకు ఆర్థికశాఖ పోలవరం నిధుల విషయాన్ని మంత్రిమండలి ముందు ఉంచింది. పోలవరం తొలి దశకు అవసరమయ్యే పూర్తి నిధులను అంచనా వేసి పోలవరం డీపీఆర్‌ను రూపొందించడంతో.. అవసరమయ్యే పూర్తి నిధులకు పలు స్థాయిలలో ఆమోదముద్ర వేశారు. ఇప్పుడు కేంద్ర మంత్రిమండలి ఆమోదిస్ంచినందున వెంటనే నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది.పోలవరం ప్రాజెక్టుకు ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయించడం లేదు. 2016 తర్వాత నాబార్డుతో కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. పోలవరంకు అయ్యే ఖర్చు నాబార్డు ఇస్తుంది. అయితే కేంద్రానికి రుణం రూపంలో ఇస్తుంది.. అది ఏపీరాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తోంది. దీంతో పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వబోయే 12 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను అడ్వాన్స్‌గా ఇవ్వాలని కోరుతున్నారు. ఆ నిధులు వస్తే ఆర్థికంగా వెసులుబాటు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# వైసీపీలో మూకుమ్మడి రాజీనామాలు

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల విప్లవం కనిపించబోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు గుడ్ బై చెప్పేందుకు రెడీ అవుతున్నారు. రాజ్యసభకు తమకు పదకొండు మంది ఎంపీలు ఉన్నారని.. తమ మద్దతే కేంద్ర ప్రభుత్వానికి కీలకమని అనుకుంటున్నారు. అయితే ఇప్పుడు రాజ్యసభ సభ్యులు ఎక్కువ మంది పార్టీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీల్లో చేరిపోవడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు గురువారం తన రాజీనామాను రాజ్యసభ చైర్మన్ కు ఇవ్వనున్నారు. ఆ తర్వాత వైసీపీకి రాజీనామా చేస్తారని చెబుతున్నారు. గత ఎన్నికల్లో రేపల్లె నియోజకవర్గం నుంచి తన కుటుంబానికి కాకుండా ఇతరులకు టిక్కెట్ ఇవ్వడంతో ఆయన అసంతృప్తికి గుర్యయారు. ఆయనతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన మరో ఎంపీ బీద మస్తాన్ రావు కూడా రాజ్యసభకు.. వైసీపీకి రాజీనామా చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. మరికొంత మంది ఎంపీలుగా కూడా అదే బాటలో ఉన్నారని.. ఇతర పార్టీలతో వారు జరుపుతున్న చర్చలు కొలిక్కి వస్తే.. అందరూ మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తారని అంటున్నారు.ఏపీ శాసనమండలిలో వైసీపీకే మెజార్టీ ఉంది. అయితే ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్సీలు ఒక్కొక్కరిగా రాజీనామాలు చేసేందుకు రెడీ అయిపోయారు. చీరాల నేత పోతుల సునీత తన ఎమ్మెల్సీ పదవితో పాటు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. త్వరలో భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని ఆమె చెబుతున్నారు. మరికొంత మంది ఎమ్మెల్సీలు కూడా ఇదే దారిలో ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీలో లేకుండా ఉన్నా మంచిదే కానీ వైసీపీలో మాత్రం ఉండకూడదని అనుకుంటున్నారు. వారంతా ధైర్యంగా పదవులకు కూడా రాజీనామాలు చేయడానికి మరో కారణం ఉందన్న వాదన వినిపిస్తోంది. రాజ్యసభ సభ్యులు రాజీనామా చేస్తే ఉపఎన్నికలు వస్తాయి. వైసీపీకి అసలు బలం లేదనందున.. ఒక్క సీటు కూడా గెలుచుకునే అవకాశం ఉండదు. మొత్తం కూటమికే దక్కుతాయి. రాజీనామా చేసిన వాళ్లు మళ్లీ కూటమి పార్టీల్లో చేరితే సీట్లు వారికే ఇస్తారు అంటే పదవులు వారికే వస్తాయి. ఎమ్మెల్సీ పదవులు కూడా అంతే. అందుకే వారు రాజీనామాకు సిద్ధమవుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపికీ అసెంబ్లీలో కనీస బలం లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారుతోంది. రాజీనామాల విప్లవానికి కారణం అవుతోంది.

# హైదరాబాద్ కు చేరిన కవిత

**హైదరాబాద్ :** సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయలుదేరారు. ఐదు నెలల తరువాత కవితకు ఎట్టకేలకు బెయిల్ రావడం తెలిసిందే. నిన్న బెయిల్ రావడంతో రాత్రి 9 గంటలకు తిహార్ జైలు నుంచి కవిత విడుదల కాగా, భర్త అనిల్, సోదరుడు కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ఆమెను రిసీవ్ చేసుకున్నారు. అక్కడి నుంచి రాత్రి ఢిల్లీలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు వెళ్లారు. నేడు రౌస్ అవెన్యూ కోర్టులో కేసు విచారణకు ఆన్ లైన్ వేదికగా హాజరయ్యారు. అది పూర్తయ్యాక భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయలుదేరారు. సాయంత్రం దాదాపు 5 గంటలకు శంషాబాద్ కు చేరుకోనున్నారు. వీరికి గ్రాండ్ వెల్కమ్ చెప్పేందుకు పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

# కొత్త రేషన్ దుకాణాలు- ఉద్యోగాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సీఎం అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. 22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై రీ సర్వే చేయాలని, సర్వే రాళ్లపై ఉన్న జగన్ బొమ్మల తొలగించాలని తీర్మానించింది. సెబ్ రద్దు చేసి ఎక్సైజ్ శాఖను పునరుద్ధరించాలని తేల్చింది. రివర్స్ టెండరింగ్ విధానానికి ముగింపు పలికింది. పోలవరం ఎడమకాలువ పురుద్ధరణ, కాలువ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచేలా నిర్ణయం తీసుకుంది. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకి కూడా కేబినెట్ ఓకే చెప్పింది. వీటితోపాటు రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టులు భర్తీ చేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. కొత్తగా 2,771 రేషన్ దుకాణాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇకపై ఇవాల్టి నుంచి పేపర్ లెస్ కేబినెట్ మీటింగ్ నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2014-19 మధ్య ఇలా పేపర్ లెస్ కేబినెట్ చంద్రబాబు నిర్వహించే వాళ్లు. తర్వాత ప్రభుత్వం మారడంతో ఆ విధానానికి స్వస్తి చెప్పారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావడంతో మళ్లీ పేపర్ లెస్ విధానం తీసుకొచ్చారు.

ఈ విధానంలో మంత్రులకు ఆన్‌లైన్‌లోనే నోట్ ఇతర వివరాలు అందజేస్తారు. ఇప్పటికే మంత్రులకు సహాయం చేసే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానం రద్దు. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో తొలగింపు పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్. ఈ పనుల్లో ప్రస్తుత కాంట్రాక్ట్ సంస్థనే కొనసాగించేందుకు నిర్ణయం ఆబ్కారీ శాఖ పునర్ వ్యవస్థీకరణకు పచ్చజెండా. తదనుగుణంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రద్దుకు ఆమోదం వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు ఓకే చెప్పిన క్యాబినెట్ సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అంగీకారం

# ఏపీలో 2 ఇండస్ట్రియల్ సిటీస్

**న్యూఢిల్లీ :** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం ఏపీపై కరుణ చూపిస్తోంది. తాజాగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో భారీ పారిశ్రామిక హబ్ లు వస్తున్నాయని వెల్లడించారు. ఓర్వకల్లులో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక హబ్ వస్తోందని తెలిపారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ప్రాజెక్టు వ్యయం రూ.2,786 కోట్లు అని వివరించారు.

ఈ పారిశ్రామిక హబ్ లో రూ.12 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, దీని ద్వారా 45 వేల మందికి ఉపాధి కలుగుతుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఇక, కొప్పర్తి పారిశ్రామిక హబ్ ను 2,596 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. దీని కోసం రూ.2,137 కోట్ల వ్యయం చేయనున్నారని పేర్కొన్నారు. కొప్పర్తి పారిశ్రామిక హబ్ ద్వారా 54 వేల మందికి ఉపాధి కలుగుతుందని చెప్పారు.

# రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వాహనదారులపై స్పెషల్ డ్రైవ్

**సిద్దిపేట** రాంగ్ సైడ్ డ్రైవింగ్ మీకు ప్రమాదకరం మరియు మీ ఎదురుగా వచ్చే వారికి మరింత ప్రమాదకరం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తాం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఒక రోడ్డు ప్రమాదంతో జీవితాన్నే మార్చేస్తుంది మరణం లేని కారణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమే రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే 21 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడంవల్ల చేసే వ్యక్తికి ప్రమాదం మరియు ఎదురుగా వచ్చే వ్యక్తి కూడా చాలా ప్రమాదమని రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా వివరిస్తామని హెచ్చరించారు ముందుకు వెళ్లి డివైడర్ వద్ద మలుపుకొని సరియైన మార్గంలో వెళితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని సూచించారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి చట్ట ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏ ఎస్ఐలు ఉమేష్, సదాశివరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవనకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని పునః ప్రారంభించాలి

- **ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి**
- **మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలి**
- **అధికారులు స్పందించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తాం.**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్**
- **ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేత**

**దేవనకొండ :** మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తక్షణమే పునః ప్రారంభించాలని,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా నిత్యం కరువు,కాటకాలతో సతమతమవుతొందని అన్నారు.కరువు తో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందని అన్నారు.ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని,వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందని,మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వ్యయప్రాయసాలతో వందలాది మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారని,చదువుకునేందుకు పాఠశాలలు ఉన్నా, ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా డి.ఎన్.టి వసతి గృహం ఉండేదని,పక్కా గృహం లేదని, ఇతర కారణాలు చూపి,నిర్వహణ లోపంతో మూసివేయడం ఏంటని ? ఆగ్రహం వ్యక్తం చేశారు.వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు టీసి లు తీసుకొని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని, దీంతో అడ్మిషన్లు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా మండల కేంద్రంలోబాలికల వసతి గృహం లేకపోవడంతో కర్నూలు,ఆదోని తదితర ప్రాంతాలకు విద్యాను అభ్యసిస్తున్నారని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నపించిన, వాటిని గాలికొదిలేశారని ఆరోపించారు. దశల వారీ ఉద్యమాల్లో భాగంగా రాస్తారోకో నిర్వహిస్తున్నామని, అధికారులు తక్షణమే స్పందించి,మండల కేంద్రంలో మూసివేసిన బీసీ బాలుర వసతి గృహాన్ని పునః ప్రారంభించి,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేయాలని,లేనిపక్షంలో ఉద్యమాలు మరిన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు ఉమేష్,సురేంద్ర,అభి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలను ఖాళీ చేయండి

హైదరాబాద్‌లో హైడ్రా హడలెత్తిస్తోంది.. అక్రమ కట్టడాల అంతుచూస్తోంది.. సామాన్యుడైనా, వీఐపీ అయినా? అందరికి ఒకే రూల్ అంటూ దూసుకెళ్తోంది.. ప్రజాప్రతినిధులైనా, రాజకీయ ప్రముఖులైనా, సెలబ్రిటీలైనా.. ఆక్రమణలు అని తేలితే నేలమట్టం చేసుడే.. ఇలా హైడ్రా.. హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ సంచలనంగా మారింది.. ఈ హైడ్రా ప్రకంపనలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా షేక్ చేస్తున్నాయి? ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాలు.. ఏవైనా కావొచ్చు.. ఆక్రమిస్తే తిరిగి ఇచ్చేయండి. లేదంటే అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం వార్నింగ్ ఇస్తోంది. మున్సిపాలిటీల్లో ఆక్రమణకు గురైన భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేయాలని మునిసిపల్ శాఖమంత్రి నారాయణ హెచ్చరించారు. లేదంటే ప్రభుత్వమే లాక్కుంటుందని స్పష్టం చేశారు. విశాఖ కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ నిర్వహణ, సాలీడ్ వేస్ట్ మేనేజిమెంట్ ప్లాంట్ పనితీరు పరిశీలించిన నారాయణ.. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. ప్రధానంగా మున్సిపల్ శాఖ అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు.మరోవైపు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఆక్రమణలపై స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆక్రమణదారులు కబ్జా చేసిన చేసిన స్థలాలు తిరిగి ఇవ్వకుంటే.. హైడ్రా తరహా చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. పార్కులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు.. అక్రమార్కులు దారికి రాకుంటే హైడ్రా తరహా యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఒకాగా.. హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలతో ప్రకంపనలు పుట్టిస్తోంది. అటు ఏపీలోనూ ఇదే సీన్ రిపీట్ అవుతుందని అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీచేస్తోంది. ఆక్రమణల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని.. అక్రమార్కులు ముందే మేల్కొని ఆక్రమించిన స్థలాలను తిరిగి ఇచ్చేయాలని సూచిస్తోంది. ఈ హెచ్చరికలతో ఆక్రమణదారులు దారికొస్తారా? లేదంటే బుల్డోజర్ల దాకా పరిస్థితి తెచ్చుకుంటారా అనేది చూడాల్సి ఉంది.. ఏదిఏమైనప్పటికీ.. హైడ్రా తెలంగాణలోనే కాదు.. ఏపీలో కూడా చర్చనీయాంశంగా మారడం గమనార్హం..

# కలవరపెడుతున్న ఫుడ్ పాయిజన్స్

**విజయవాడ :** ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో దాదాపు 800 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఒక్కరోజే దాదాపు 342 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు. గడిచిన మూడు రోజులుగా తీవ్రమైన జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై కమిటీ వేశామని ట్రిపుల్ ఐటీ పరిపాలనాధికారి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అశ్రద్ధ తగదని నిన్ననే అధికారులను హెచ్చరిస్తూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. అయినా అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. వారం క్రితమే అపోలో మెడికల్ యూనివర్సిటీలో దాదాపు 300 మందికి పైగా విద్యార్థులు ఇదే విధంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజన్ కారణంగా కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో ఆస్పత్రిలో చేరారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన వారికి చికిత్స అందించి ఇంటికి పంపారు. ఇప్పటికీ కొంత మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆస్పత్రి యాజమాన్యం విద్యార్థులకు మాటిస్తూ ఆస్పత్రి డీన్ పేరుతో లేఖను విడుదల చేసింది. మొన్ననే కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీనిపై వెంటనే అప్రమత్తమై మెరుగైన చికిత్స అందించాల్సిందిగా విద్య, వైద్య శాఖల అధికారులకు మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

### వర్షాకాలం కావడంతో అనారోగ్య సమస్యలు

వాతావరణం మారడంతోపాటు వర్షాకాలం కావడంతో రాష్ట్రంలో డయేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి.

ముఖ్యంగా హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు ఎక్కువగా అనారోగ్యం బారినపడుతున్నారు. అపరిశుభ్ర వాతావరణం, కలుషితమైన ఆహారం తినడం, నీటి విషయంలో అజాగ్రత్తగా ఉండటం ఈ అనారోగ్యాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న స్కూల్, కాలేజీ హాస్టళ్లలోనే ఎక్కువగా ఇలాంటి కేసులు నమోదు కావడం గమనార్హం. వర్షాకాలం నేపథ్యంలో తాగేనీరు, పరిసరాల పరిశుభ్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గోపాలరావుపేట ఆల్ఫోర్స్ విద్యార్థులు



**రామడుగు** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో జూనియర్ విభాగంలో పాల్గొని ప్రతిభను కనబరిచిన కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల కు చెందిన విద్యార్థులు కే అశ్విత్ తొమ్మిదవ తరగతి బి వరుణ్ తేజ్ ఏ స్రవంతి ఎం అక్షర ఎనిమిదవ తరగతికి చెందిన విద్యార్థులు సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైనారు. వీరు అక్టోబర్ నెలలో హర్యాన రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ

## - సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రావు



**కమాన్ పూర్** అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడం జరుగుతుందని సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు.బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో పంట రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సభ వేశాధికారి గిరి రామకృష్ణ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రుణమాఫీ కాని వారు మళ్లీ చేసుకోవాలని అర్హులైన వారందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని చేరుకున్నారు. అలాగే రుణమాఫీ కాని వారు ఆధార్ కార్డు మరియు రైతు యొక్క నిర్ధారణ పత్రం తీసుకువచ్చి వ్యవసాయ అధికారికి ఇవ్వాలని ఆయన అన్నారు. అలాగే గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 29న నాగారం గ్రామపంచాయతీ 30న కమాన్ పూర్ 31న పే రా పల్లి సెప్టెంబర్ 2న సిద్ది పల్ల 3 న గొల్లపల్లి నాలుగో తేదీన జూలపల్ల5 తేదీన పెంచికలపేట్ 6తేదీన రొంపి కుంట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాధికారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

# సంగం డైరీ ముందు ఉద్రిక్తత

**నల్లగొండ** మిర్యాలగూడ మండలం, శ్రీనివాసనగర్ లోని సంగం డైరీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. డైరీ ప్రారంభోత్సవాన్ని పాడి రైతులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో డైరీ సిబ్బందికి పాడి రైతులకు మధ్య వాగ్వాదం జరిగింది. గతంలో విటి డైరీ గా ఉన్న సంస్థను బకాయిలు పడ్డ నేపథ్యంలో.. బ్యాంక్ అధికారులు సంఘం డైరీకి విక్రయించారు.బుధవారం నాడు నేడు నూతన యాజమాన్యం డైరీని ప్రారంభించేందుకు సన్నద్ధం కాగా.. తమకు పాత బకాయిలు చెల్లించాలంటూ రైతులు ఆందోళనకు దిగారు. బ్యాంక్ అధికారులు, సంఘం డైరీ యాజమాన్యం కుమ్మక్కై. దొడ్డిదారిలో డైరీ ఫార్మ్ ను చేజిక్కించుకున్నారని ఆరోపించారు.

# మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలకు హైడ్రా నోటీసులు

**మేడ్చల్** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలకు హైడ్రా నోటీసులు జారీ చేఇంది. డిగల్ లోని ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజీలకు నోటీసులు జారీ అయ్యాయి. చిన్న దామెర చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు అందాయి.

15 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీచేసారు. కాలేజీలకు ప్రత్యామ్నాయా మార్గాలు చూసుకోవాలి... లేనిపక్షంలో చర్యలు తప్పవంటూ హైడ్రా నోటీస్లో పేర్కోంది. చెరువులో నిర్మించిన మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలను హైడ్రా బృందం పరిశీలించింది.గతంలో చిన్నదామోర చెరువు ఎఫ్.టి.ఎల్లో నిర్మించిన కొన్ని బిల్డింగులు మున్సిపల్ అధికారులు కూల్చేసిన విషయ తెలిసిందే.

# సంస్కారాలు



గృహస్థు పాటించాల్సిన సంస్కారాల గురించి మనకు మన ప్రాచీన మహర్షులు గృహ్య సూత్రాల రూపంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితమే చెప్పి ఉన్నారు. సంస్కారం అంటేనే సంస్కరించునది అని అర్థం. అంటే, ఈ సంస్కారాలు పాటించడం ద్వారా మనిషి సంస్కారవంతుడు అగుచున్నాడు. ఏవిధంగా అయితే మట్టిలో ఇతర ఖనిజలవణాలతో కలిసిపోయి దాదాపుగా మట్టిలాగే దొరికిన బంగారం, సంస్కరించబడి, అనుభవయోగ్యమైన సువర్ణంగా, ఆభరణాలుగా మారుతుందో, అలాగే మనిషి కూడా సంస్కారాలు పాటించడంద్వారా ఉన్నతమైన జీవన విధానాన్ని, పరిపక్వమైన మానసికస్థితిని పొందుచున్నాడు. తద్వారా సమస్తజనాలూ సుఖసంతోషాలతో నివసించగలిగేలా క్రమశిక్షణతో కూడిన నడవడికగల ఒక సర్వోన్నత ధార్మికసమాజాన్ని నిర్మించగలిగాడు. సంస్కారాల సంఖ్యగురించి అభిప్రాయ భేదాలున్నా, లోకంలో ప్రాచుర్యంపొందినవి మాత్రం పదహారే. ఈ పదహారు రకాల సంస్కారాల గురించి, అవి అనుసరించాల్సిన సమయాల గురించి, వాటి విధానాల గురించి, ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. మనిషికి ఈ సంస్కారాలు జరిగినట్లుగా మనకంటికి ఏమైనా మార్పులు కనిపిస్తాయా? అంటే కొన్ని సంస్కారాల తాలూకు మార్పులు కంటికి కనిపిస్తాయి, కొన్ని కనిపించవు. ఎందుకంటే, కొన్ని సంస్కారాలు శరీర సంబంధ వేషభాషలలో మార్పులు తీసుకొస్తే, కొన్ని సంస్కారాలు మానసిక పరిపక్వతనీ, ఉన్నతమైన ఆలోచనావిధానాన్నీ, సామాజిక శ్రేయస్సును కలిగిస్తాయి. శరీర సంబంధ మార్పులు కంటికి కనిపిస్తాయి, కానీ మానసికమైన మార్పులు మాత్రం వారి ప్రవర్తనలో, మాట్లాడే విధానంలో, ఎదుటివారిని గౌరవించే తీరులో, వారు తీసుకునే నిర్ణయాలలో ప్రతిబింబిస్తాయి. ఏది ఏమైనా, 'వస్త్రేణ వపుషా వాచా విద్యయా వినయేనచ వకారైః పంచభిర్యుక్తః నరోభవతి పూజితః' అను ఆర్యోక్తిని అనుసరించి, ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, పంచవకారాలైన వస్త్రం, వేషభాషలు, విద్యా వినయాలను పాటించాలి. వాటిని నేర్పించేది కూడా ఈ సంస్కారాలే. గర్భాధానం మొదలుగాగల పదిహేను సంస్కారాలు మనిషి జీవించి వుండగా జరిపించేవి కాగా, పదహారవ సంస్కారమైన అంత్యేష్టిమాత్రం మనిషి మరణించిన తరువాత జరిపించేది. ఇది మానవశరీరాన్ని అగ్ని మొదలైన పంచభూతాలకు హవిస్సుగా అర్పించే పరమ పవిత్రమైన సంస్కారంగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దాదాపుగా ప్రతి సంస్కారమూ అగ్నిని ఆధారంగాచేసుకునే జరపాలని సమస్త గృహ్యశాస్త్రాలూ చెప్తున్నాయి. సంస్కారాల వలన సంస్కరింపబడి, దయ ఓర్పు మొదలైన ఆత్మగుణాలు కలిగినవారు పరమపదాన్ని పొందుతారని స్మృతులు చెప్తున్నాయి. సంస్కారాల వరుసక్రమంలో అభిప్రాయ భేదాలున్నా, దాదాపుగా అందరూ

# వజ్రాల సీతాకోక చిలుకల బ్యాగు.. విలువెంతో తెలుసా!



రోమ్: సాధారణంగా ఓ హ్యాండ్ బ్యాగు ఖరీదు 500 రూపాయల నుంచి ప్రారంభమై వేలల్లో ఉంటుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన బ్రాండ్స్‌కు చెందిన ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగుల విలువ లక్షల్లో ఉంటుంది. కానీ ఇటలీకి చెందిన ఓ బ్యాగుల కంపెని ఇటీవల తయారు చేసిన బ్యాగు విలువ తెలిస్తే అందరూ నోళు వెల్లబెట్టాల్సిందే. అలిగేటర్(మొసలి జాతికి చెందిన) చర్మంతో తయారు చేసిన ఈ చిన్న బ్యాగు విలువ రూ. 53 కోట్లు అంట. దీంతో ప్రస్తుతం ఇది ప్రపంచంలోని అంత్యంత ఖరీదైన బ్యాగు అయ్యింది. అయితే దానికి ఎందుకు అంతా ఖరీదు అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్యాగును వజ్రాలు, మరకత మాణిక్యాలతో పాటు విలువైన రాళ్లతో అలంకరించారు. దీనిని బోరిని మిలానేసి అనే లగ్జరీ లెదర్ హ్యాండ్ బ్యాగుల కంపెనీ తయారు చేసింది. చూడగానే కళ్లు చెదరిలా తయారు చేసిన ఈ బ్యాగును అలిగేటర్ చర్మంతో తయారు చేసిన ఈ బ్యాగుపై తెల్లరంగు బంగారంతో తయారు చేసిన 11 సీతాకోక చిలుకలను అమర్చారు. ఈ సీతాకోక చిలుకలపై మొత్తం 30 క్యారట్ల వజ్రవైఢూర్యాలు, అరుదైన మరకత మాణిక్యాలను పొదిగారు. అయితే ఈ బ్యాగు తయారు చేసేందుకు దాదాపు 1000 గంటలకు పైగా సమయంలో పట్టిందని ఈ సంస్థ వెల్లడించింది. దీనితోపాటు ఇలాంటివే మరో రెండు బ్యాగులను కూడా ఈ సంస్థ తయారు చేసింది. కాగా ఖరీదైన ఈ హ్యాండ్ బ్యాగులను మహాసముద్రాల కాలుష్యంపై అవగాహన కలిగించేందు కోసమే తయారు చేసినట్లు బోరిని మిలానేసి సంస్థ తెలిపింది. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును సముద్ర కాలుష్య నివారణకు వినియోగిస్తామని ఈ సంస్థ వెల్లడించింది. అయితే దీనిని ఇంతవరకు ఎవరూ ఖరీదు చేయలేదని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచలోనే అంత్యంత ఖరీదైన ఈ బ్యాగును ఏ సంపన్నులు సొంతం చేసుకుంటారో వేచి చూడాలి.

# పుష్కరతుంగ... భద్రగంగ



జలాన్ని దేవతా రూపంలో తల్లిగా భావించి పూజించడం హిందువుల సంప్రదాయం. నదీస్నానాలు, కోనేటి స్నానాలు, మంగళ స్నానాలు, సముద్ర స్నానాలు... అలాగే తీర్థ యాత్రలు, పుణ్య క్షేత్రాలు దర్శనం... సమస్తం నీటితో ముడిపడి వున్నాయి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. సకల జీవరాశులకు ప్రధానమైన జలస్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. 'తుంగే పానీ.. గంగే స్నానే' అన్నది ఆర్యోక్తి. గంగానదిలో స్నానం చేస్తే ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర జలాలు తాగితే అంతే పుణ్యం వస్తుందని దీనికి అర్థం! అసలు తుంగభద్ర నది ఎలా ఏర్పడిందో తెలుసుకుందాం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో వేయగా శ్రీ మహావిష్ణువు వరాహావతారమెత్తి తన కోరలతో భూమిని సాగరం నుండి పైకెత్తి సర్వజీవులనూ రక్షించాడు. తుంగ (ఎత్తు) నుండి రావడం వల్ల తుంగానదిగానూ, హిరణ్యాక్షుని సంహరించే సమయంలో వరాహరూపుడైన విష్ణువు కుడి కోర నుండి కారిన లాలాజలం భద్రానదిగానూ ఉద్భవించాయి.పుష్కరాలు జరిగే 12 నదులలో తుంగభద్ర ఒకటి. రాష్ట్రంలో చివరి తుంగభద్ర పుష్కరాలు 2008 లో జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి తుంగభద్ర పుష్కరాలు ఇవే. నవగ్రహాల్లో ఒకటైన గురు గ్రహం సంవత్సరానికి ఒకసారి చొప్పున 12 రాశుల్లో పరిభ్రమిస్తుంటుంది. బృహస్పతి మకరరాశిలో ప్రవేశించే సమయంలో తుంగభద్ర నదికి పుష్కరాలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ముక్కోటి దేవతలు ఆ నదిలో కొలువై ఉంటారని, ఈ సమయంలో ఆ నదిలో స్నానమాచరించిన వారి పాపాలు తొలిగి.. పుణ్యం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.ప్రముఖ దేవాలయాలను తాకుతూ వెళుతున్న తుంగభద్ర..కర్ణాటక: శృంగేరి (చిక్మగుళూరు), పంపావతి దేవాలయం(కంప్లి), హరిహరేశ్వర దేవాలయం(హంపి).ఆంధ్రప్రదేశ్: రాఘవేంద్రస్వామి ఆలయం, (మంత్రాలయం), శివరామాలయం (గుండ్రేవుల).తెలంగాణ: సంతాన వేణుగోపాలస్వామి ఆలయం (వేణిసోంపురం), వైకుంఠ నారాయణ స్వామి ఆలయం (రాజోళి), సూర్యనారాయణ స్వామి ఆలయం (పుల్లూరు), జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు (అలంపూర్), సంగమేశ్వరాలయం. తుంగ, భద్ర నదులు కలసి కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల నుంచి ప్రవహిస్తాయి. ఈ రెండు నదులు కలిసి తుంగభద్ర నదిగా మారి.. కర్ణాటకలో కృష్ణా పరివాహక ప్రాంతం మీదుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం మేళగనూరు వద్ద ప్రవేశిస్తుంది. తెలంగాణలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద తుంగభద్ర రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అనంతరం పులికల్, రాజోళి, పుల్లూరు మీదుగా సాగుతూ నదీతీరంలో కొలువైన దేవతల పాదాలను అభిషేకిస్తూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. తుంగభద్ర నది రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత సుమారు 90 కిలోమీటర్ల మేర ప్రవహించి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సంగమం అవుతున్నది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురువడంతో తుంగభద్ర నది జలకళను సంతరించుకుంది.

# చేపలో ఎన్ని పోషాకాలున్నాయో.. తెలుసా...?

హైదరాబాద్ : చేపల పులుసే కాదు, చేపల వేపుడు కూడా అద్భుతంగానే ఉంటుంది. అయితే ఏదో ఒక రూపంలో చేపలను వారంలో కనీసం 2 లేదా 3 సార్లు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.వయస్సు మీద పడడం వల్ల ఎవరికైనా సహజంగానే మతిమరుపు వస్తుంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయట పడవచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందట. జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు.-చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. - చేపలను తరచూ తినడం వల్ల వాటిల్లో ఉండే డోపమైన్, సెరొటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. -చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్



# ప్రకృతిని పరిరక్షించుకోకపోతే విపత్తులు తప్పవు

**- తిండిగింజలు - 2.3 కోట్ల టన్నులు - కూరగాయలు - 2.1 కోట్ల టన్నులు - ఏటా మనం వృథా చేస్తున్న ఉత్పత్తులు (ఆహార శుద్ధీకరణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం...)**

**- పండ్లు- 1.2 కోట్ల టన్నులు - ఈ వృథా మొత్తం విలువ - 440 కోట్ల డాలర్లు (రూ. 32,329 కోట్లు) - ఈ ఆహార వృథా ద్వారా ఉత్పత్తి అయ్యే చెత్తను కూడా పరిగణనలోకి తీసుకుంటే విలువ: 1,060 కోట్ల డాలర్లు(రూ. 77,885 కోట్లు)**

**68 శాతం..** 1970 - 2016 మధ్యకాలంలో తగ్గిపోయిన క్షీరదాలు, పక్షులు, ఉభయ చరాలు, సరిసృపాలు, చేపల సంతతి

**49 శాతం..** భారత్‌లో కేవలం రెండేళ్లలోనే కాలుష్యం బారిన పడ్డ నదీ ప్రవాహాలు. ఢిల్లీలో యమున, డామన్ లోని డామన్ గంగ, ముంబైలోని మీఠీ, హరియాణాలో గగ్గర్, గంగా నదిలోని పలు ప్రాంతాలు ఇందులో ఉన్నాయి.

**భారత్‌లో క్షీణత...** క్షీరదాల సంతతిలో తగ్గుదల 12 శాతం. కప్పల వంటి ఉభయ చరాల్లో 19 శాతం క్షీణత. పక్షుల్లో 3 శాతం తగ్గుదల.

**85 శాతం..** మనిషి కోల్పోయిన చిత్తడినేలల విస్తీర్ణం

**1,000** గంగ నదీ పరీవాహక ప్రాంతంలో ఉపనదులు, ఇతర జల వనరుల ప్రవాహాన్ని అడ్డుకుంటున్న ఆనకట్టల సంఖ్య

**3** అటవీ వినాశనం విషయంలో భారత్ ర్యాంకు. చైనా, వియత్నాంలో మనకంటే ఎక్కువ విధ్వంసం జరుగుతోంది!

**21.000** లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పీఐ)లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా గమనిస్తున్న జంతుజాలాల సంఖ్య

**0.03 శాతం..** దేశ భౌగోళిక విస్తీర్ణంలో చిత్తడి నేలలు.

**2,500** మన జీవనదుల్లో మిగిలిన గాంజెటిక్ డాల్ఫిన్ల సంఖ్య!

**82 కోట్లు** దేశంలోని 12 నదీ పరీవాహక ప్రాంతాల్లో నీటి సమస్య ఎదుర్కొంటున్న జనాభా.

**గొరిల్లాలు.. బూడిద రంగు చిలకలు** ప్రమాదం అంచుల్లోన ఉన్న జంతుజాలంలో ఇవి రెండు మాత్రమే. ఇంకా అనేకం ఉన్నాయి.

హరివిల్లులో ఏడు రంగుల స్థానంలో ఒక రంగు మాత్రమే ఉంటే? భూమ్మీద తెల్లటి పూలు మాత్రమే పూస్తే? పండ్లు అన్నింటి రుచి ఒకేలా ఉంటే? అబ్బే... ఏం బాగుంటుంది అంటున్నారా? నిజమే. అన్నీ ఒకేలా ఉంటే బోర్ కొట్టేస్తుంది! వైవిధ్యం అనేది మనసుకు ఆనందం కలిగిస్తుంది! ప్రయోజనాలూ బోలెడు! కానీ.. ఈ విషయం మనిషికి పూర్తిగా అర్థమైనట్లు లేదు. ఎందుకంటే.. మన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుందని తెలిసినా... వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితరాల పేరుతో.... అడవులు, నదులు, సరస్సులు, నేలలను నాశనం చేస్తూనే ఉన్నాడు! వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సిద్ధం చేసిన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ -2020 చెబుతున్నది ఇదే! కోవిడ్ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. కోట్ల కేసులు.. లక్షల్లో మరణాలు... ఆర్థిక వ్యవస్థ ఛిద్రం.. ఉద్యోగాల కోత. ఇలా ఎన్నెన్నో సమస్యలకు ఒక వైరస్ కారణమైందంటే ఆశ్చర్యం అనిపించక మానదు. కానీ.. కోట్ల సంవత్సరాలపాటు జంతువుల్లో నిక్షేపంగా బతికిన ఈ వైరస్‌లు ఈ మధ్య కాలంలో మనిషికి ఎందుకు సంక్రమిస్తున్నాయో.. కారణమేమిటో మీరెప్పుడైనా ఆలోచించారా? హెచ్1ఎన్1 కానివ్వండి, చికెన్ గున్యా కానివ్వండి. స్వైన్‌ఫ్లూ కానివ్వండి అన్నీ జంతువుల నుంచి మనిషికి సోకిన వ్యాధులే. ఇప్పుడు కోవిడ్%--%19 కూడా. మనిషి ఎప్పుడైతే అటవీ సంపదను తన స్వార్థం కోసం విచ్చలవిడిగా వాడటం మొదలుపెట్టాడో అప్పటి నుంచే ఈ సమస్య కూడా పెరగడం మొదలైందని అంటారు నిపుణులు.ప్రకృతిని, జీవజాలాన్ని పరిరక్షించుకోవడం ఇప్పటికైనా నేర్చుకోకపోతే కోవిడ్%--%19 తరహా విపత్తులు మరిన్ని ఎదుర్కోక తప్పదని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ %--%2020లో స్పష్టం చేసింది. రెండేళ్లకు ఒకసారి విడుదల చేసే లివింగ్ ప్లానెట్ రిపోర్ట్‌ను ఈసారి దాదాపు 125 మంది నిపుణులు కలిసి సిద్ధం చేశారు. 1970 నుంచి 2016 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 21 వేల క్షీరదాలు, పక్షులు, జలచరాలు, సరిసృపాలు సంతతిని పరిశీలిస్తూ సిద్ధం చేసిన ఈ నివేదిక దాదాపు 164 పేజీల నిడివి ఉంది. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ పరిశీలించిన వాటిల్లో మూడింట రెండు వంతుల జంతుజాలం క్షీణావస్థలో ఉంది. మొక్కల విషయానికొస్తే... ప్రతి ఐదింటిలో ఒకటి అంతరించిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు నివేదిక చెబుతోంది. గత ఏడాది ఉష్ణమండల ప్రాంతాల్లోని అడవులనే పరిగణనలోకి తీసుకుంటే.. ఆరుసెకన్లకు రెండు ఎకరాల చొప్పున నష్టపోయామని నివేదిక తెలిపింది. అడవులు నరికివేసి వ్యవసాయం చేయడం మొదలుకొని నదీజలాల కాలుష్యంతో జలచరాలకు ముప్పు తేవడం వరకూ అన్నింటి ఫలితంగా భూమి ఇప్పుడు అత్యవసర సాయం కోరుతూ ఆక్రందనలు చేస్తోందని వివరించింది. ఈ పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేకపోతే ఇంకో పదేళ్లలో సరిచేసుకునేందుకు వీలు కానంత పెద్ద ప్రమాదంలో పడతామని హెచ్చరించింది. అయితే ఇప్పటికైనా పరిస్థితి మించిపోలేదని, దేశాలన్నీ కలిసికట్టుగా పచ్చ'ధనం' పండిస్తే.. వినియోగం విషయంలో మనల్ని మనం మార్చు కోగలిగితే భూమి మరికొన్ని కాలాలపాటు పచ్చగా ఉండేందుకు అవకాశం లేకపోలేదని చెబుతోంది ఈ నివేదిక.

**ఇవీ కారణాలు** భూ వినియోగంలో మార్పులు. అటవీ విస్తీర్ణం వేగంగా తగ్గిపోతూ ఉండటం, జంతుజాలాల ఆవాస యోగ్య ప్రాంతాలు కుంచించుకుపోవడం జీవవైవిధ్యం తగ్గుదలకు ఒక కారణం. ప్రకృతి వనరుల విచ్చలవిడి వాడకం రెండో కారణం. ఇన్వేసివ్ స్పీషీస్ (ఇతర జీవావరణాల నుంచి వచ్చిన జంతువులు, పక్షులు, మొక్కలు) మూడో కారణం. నాలుగవ, ఐదవ కారణాలుగా కాలుష్యం, వాతావరణ మార్పులను పేర్కొనవచ్చు. భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జీవ వైవిధ్యతలో తగ్గుదలకు ప్రధానంగా వాటి ఆవాస ప్రాంత నష్టం కారణం కాగా.. ఇన్వేసివ్ స్పీషీస్, వ్యాధులు, అతి వాడకం ఇతర కారణాలుగా కనిపిస్తున్నాయి. భారత్‌లో నగరీకరణ, వ్యవసాయ కార్యకలాపాలు, కాలుష్యం వంటి కారణాల వల్ల చిత్తడి నేలలు దాదాపు లేకుండా పోయాయని లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అటవీ ప్రాంతాలు తగ్గడంతో జంతు సమూహాల్లోని సంఖ్య కూడా తగ్గిపోతోందని, ఇది కాస్తా సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతోపాటు వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతోందని ఈ నివేదిక తెలిపింది. గత ఏడాది భారత్‌లో అటవీ భూములను ఇతర అవసరాల కోసం మళ్లించాలన్న అభ్యర్థనలు దాదాపు 240 వరకూ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాగా.. సుమారు 99 శాతం ప్రతిపాదనలకు అనుమతి లభించిందని ఈ నివేదిక తెలిపింది.

**సమీకృత విధానంతోనే పరిష్కారం...** వేగంగా తగ్గిపోతున్న జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించాలన్నా, తద్వారా మానవ మనుగడను మరింత సుస్థిరం చేసుకోవాలన్నా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాల్సిందే. ఆహార ఉత్పత్తిని, వాణిజ్యాన్ని మరింత ప్రకృతి అనుకూలమైన పద్ధతుల్లో చేపట్టడం ఇందులో ఒకటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఆహారంలో కనీసం మూడో వంతు వృథాగా చెత్తబుట్టల్లోకి చేరుతుండటం జీవవైవిధ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ఈ వృథా కారణంగా గాల్లోకి చేరుతున్న విషవాయువులు వైమానిక రంగ ఉద్గారాల కంటే ఎక్కువగా ఆరు శాతం వరకూ ఉండటం గమనార్హం. ఆహార రంగం ద్వారా వెలువడుతున్న విషవాయువుల్లో 24 శాతం సరఫరా నష్టాలు, వినియోగదారులు వృథా చేయడమేనని నివేదిక తెలిపింది.ఈ నష్టాలన్నింటినీ తగ్గించుకోగలిగితే జీవవైవిధ్యం పెంపునకు తోడ్పడినట్లే. భారత్ విషయానికి వస్తే.. ఉత్పత్తి అవుతున్న ఆహారంలో వృథా అవుతున్నది దాదాపు 40 శాతం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటివి ఈ నష్టాన్ని 10 నుంచి 15 శాతంగా మాత్రమే చెబుతున్నా అంతర్జాతీయ సంస్థలు 40 శాతంగా లెక్కవేస్తున్నాయి. జంతుజాలాన్ని, ప్రకృతిని పరిరక్షించడం జీవవైవిధ్యం



# రివర్స్ టెండరింగ్, ఎస్ఈబీ రద్దు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ప్రధానంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేశారు మళ్లీ పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఆబ్కారీ శాఖ పునర్ వ్యవస్థీకరణకు ఓకే చెప్పగా ఎస్ఈబీ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) రద్దుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో తొలగింపు 77 లక్షల సర్వే రాళ్లపై జగన్ బొమ్మ తొలగింపు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ పనుల పునరుద్ధరణ ఈ పనుల్లో ప్రస్తుతం ఉన్న కాంట్రాక్ట్ సంస్థనే కొనసాగించాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివాదాల్లో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత 22ఏ, ఫ్రీ హోల్డ్ భూములు వివాదాలపై రెవెన్యూ సదస్సుల నిర్వహణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. పౌరసరఫరాల శాఖకు సంబంధించి 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటు కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపుల్లో ఈ -పోస్ మిషన్ ల కొనుగోలుకు రూ. 11.51 నిధులు విడుదల చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. సార్టెక్స్ బియ్యం స్థానంలో రేషన్ షాపుల్లో పోర్టిఫైడ్ బియ్యం అందించాలని పోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేయడం వల్ల రూ. 330 కోట్లు ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. రాష్ట్ర మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి పేషీ, సీఎంవో అధికారుల పేషీల్లో 71 పోస్టుల భర్తీ మంత్రుల పేషీల బలోపేతం కోసం 96 పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. విజన్ 2047 రూపకల్పన పై కేబినెట్‌లో చర్చ జరిగింది కొత్త మద్యం పాలసీ తెచ్చే అంశంపై కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. ఉచిత ఇసుక విధానాన్ని సులభతరం చేసేందుకు తీసుకునే నిర్ణయాలపై చర్చించారు. ఈసారి పేపర్ లెస్, ఈ-కేబినెట్ సమావేశం నిర్వహించారు. 2014-2019 మధ్య అధికారంలో ఉన్న సమయంలో టీడీపీ ప్రభుత్వం ఈ కేబినెట్ నిర్వహించింది మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ దాన్ని పునరుద్ధరించింది. మంత్రివర్గ సమావేశంలో అజెండా నుంచి నోట్స్ వరకు ప్రభుత్వం ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందజేసింది. ఈ-కేబినెట్ నిర్వహణపై మంత్రులకు, వారి పీఏలకు సాధారణ పరిపాలన శాఖ శిక్షణ ఇచ్చింది. అధికారులు మంత్రులకు ట్యాబ్‌లు కూడా కేటాయించారు.

## 30 ఏళ్ల క్రితం నిర్మించినా సరే హైడ్రా కూల్చేస్తుంది

ప్రభుత్వాన్ని నడిపించిన మంత్రిగా చేసిన కేటీఆర్'కు తెలియదా అని ఆయన నిలదీశారు. ఇక భారీ నీటిపారుదల మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముందడుగు వేస్తే, ఆయన నేతృత్వంలోనే నిజ నిర్ధారణ కమిటీ వేస్తామన్నారు. ఎక్కడ ఎప్పుడు ఎవరు చెరువులు కబ్జా చేశారో కనిపెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### తీవ్ర ఒత్తిళ్లు, అయినా వదలం

మరోవైపు హైడ్రా కూల్చివేతలు ఆపాలంటూ తీవ్ర ఒత్తిళ్లు వస్తున్నాయని సిఎం నొక్కి చెప్పారు. ఎన్ని రాజకీయ అవాంతరాలు ఎదురైనా ముందుకే వెళ్తామని తేల్చి చెప్పారు. ప్రస్తుతానికి హైడ్రా హైదరాబాద్ మహానగరానికే పరిమితమని జర్నలిస్టుల సమావేశంలో సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, నాలాల ఆక్రమణలే హైడ్రా తొలి టార్గెట్ అని ముఖ్యమంత్రి క్లారిటీ ఇచ్చారు. అనంతరమే ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అనుమతి లేని నిర్మాణాలపై దృష్టి సారిస్తామన్నారు.

### అది ఎవరైనా కూల్చుడే

జలాశయాల్లో ఎంతటి నిర్మాణాలున్నా, అవి కూలాల్సిందేనని సిఎం రేవంత్ అన్నారు. ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వాతంత్ర సంస్థ హైడ్రా మొదట కూల్చివేసింది ఎవరిదో కాదని , సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ నేత పల్లం రాజుదేనని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. విద్యా సంస్థల ముసుగులో ఎవరు కబ్జా చేసిన చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మరోవైపు విద్యార్థుల ప్రయోజనాలు కూడా చూడాల్సి ఉంటుందని , ఇందుకోసం సమయం ఇస్తామని , ఆలోపు తట్టా బుట్ట సర్దుకోవాలని స్పష్టం చేశారు..

### చట్టం వద్దు , జిఓ చాలు

హైడ్రా ఏర్పాటు కోసం ప్రత్యేకంగా చట్టం చేయాల్సిన అవసరం లేదని, దీనికి జీఓ చాలు అని సిఎం అన్నారు. ఇదే సందర్భంగా హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్న సీఎం, చెరువులను ఆక్రమించిన రాజకీయ నాయకులను, ఆయా రాజకీయ పార్టీలు సస్పెండ్ చేయాలని అభిప్రాయపడ్డారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి నేతలు తమ విధానాలు నచ్చి బేషరతుగా కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని అన్నారు. కానీ తమకు తగిన మెజారిటీ ఉందని , ఎవరి అవసరం తమకు లేదన్నారు. అలాగే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నా , హైడ్రా కూల్చివేతలు ఆగిపోవని తేల్చి చెప్పారు. జన్వాడ ఫాం హౌజ్'ను తాను ఎంపీగా ఉన్నప్పుడే బహిర్గతం చేశానని రేవంత్ రెడ్డి గుర్తి చేశారు. మరోవైపు తన ఫ్యామిలీలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేసినట్లు కేటీఆర్ నిరూపిస్తే తానే స్వయంగా దగ్గరుండి మరీ కూల్చి వేతలు ప్రారంభిస్తానని సీఎం సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ 111పై సరైన తీరులో వ్యవహరించలేదు.కానీ తాము ఆ పార్టీ లాగా అక్రమార్కుల కాదు. అందుకే సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాల మేరకు నడుచుకుంటున్నామని
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### మాట ఇచ్చినం, నెరవేర్చినం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ హయాంలో అయిదేళ్లలో రుణమాఫీ చేసింది కేవలం రూ. 13 లక్షల 329 కోట్లు మాత్రమేనన్న సిఎం అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో తిరిగి రుణమాఫీ కాని అర్హులైన రైతుల జాబితా ఉంటే ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇస్తే పరిష్కరిస్తానన్నారు. 2014 నుంచి బీఆర్ఎస్ , కాంగ్రెస్ మేనిఫెస్టోలను పోల్చి ఏ పార్టీ ఎన్ని హామీలు పూర్తి చేసిందో చర్చ చేద్దామన్నారు. ఈ మధ్యే పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా వచ్చిందని, ఎన్నికలు ఆలస్యమైతే కేంద్రం నుంచి వచ్చే నిధులేమీ ఆగిపోవని సీఎం భరోసా ఇచ్చారు.

### తెలంగాణలో ఎన్ని చెరువులు ఆగం

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని చెరువుల్లో ఎన్ని ఆక్రమణలున్నాయో అంచనా వేసేందుకు ఇంకోవైపు అధ్యయనం కొనసాగుతోందని రేవంత్ రెడ్డి విశదీకరించారు. సీఎం, మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పోరేషన్ చైర్మన్లు అందరూ ఆదర్శంగా ఉండాని, అందుకే ముందుగా రాజకీయ వ్యక్తుల నిర్మాణాలపైనే దృష్టి పెట్టామన్నారు. చెరువు శిఖం భూముల్లో కేవలం వ్యవసాయం మాత్రమే చేసుకోవాలని, అంతేగానీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదన్నారు.

### వాళ్లతో పేదలకు అన్యాయం

పెద్ద వాళ్లతో, డబ్బున్న వాళ్లతో పేదలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పేదలు తాగే జలాశయాల్లో గొప్పవాళ్లు , ధనవంతులు డ్రైనేజీ నీటిని వదిలితే మంచినీరు ఎక్కడ్నుంచి వస్తుందని నిలదీశారు. అందుకే హైడ్రా ఏర్పాటు చేసి చెరువులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

# హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు

వేసిన పిటీషన్ మీద విచారించిన హైకోర్టు ధర్మాసనం హైడ్రాకు కీలక ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ జరిగే వరకు పల్లాకు చెందిన విద్యాసంస్థలను కూల్చొద్దని ఆదేశాలు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులను కబ్జా చేసి విద్యాసంస్థలు నిర్మించారంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై బుధవారం (ఆగస్టు 28న) విచారణ జరిపిన ధర్మాసనం తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

తదుపరి విచారణ ముగిసే వరకు అనురాగ్, నీలిమ విద్యాసంస్థలను కూల్చొద్దని హైడ్రాకు ధర్మాసనం ఆదేశాలు జారీ చేశింది. అలాగే కొర్రెముల, నల్లచెరువులకు సంబంధించిన పూర్తి రికార్డులు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఇదిలా ఉంటే అక్రమ కట్టడాల కూల్చివేతల్లో టాప్ గేర్‌లో దూసుకుపోతున్న హైడ్రా ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలపైన బుల్డోజర్లను ప్రయోగిస్తోంది. ఇందులో భాగంగా టావీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగర్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టింది. హైడ్రా దృష్టిలో ఉన్న కట్టడాలపైనే కాకుండా సామాన్యునల నుంచి వచ్చిన ఫిర్యాదులపై కూడా స్పందిస్తూ సదరు నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేస్తూ వణికిస్తోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘట్‌కేసర్ మండలం వెంటాపూర్ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్‌లో ఉన్న భూమిని ఆక్రమించి అనురాగ్, నీలిమా విద్యాసంస్థలు నిర్మించారంటూ హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ విద్యాసంస్థల నిర్మాణాలపై హైడ్రా నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి నోటీసులు అందాయి. దీనిపై తమ విద్యాసంస్థలు అన్ని అనుమతులతోనే నిర్మించామని ఆక్రమణల పేరుతో అధికారుల్లో తమ ఆస్తుల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పల్లా హైకోర్టును కోరగా ధర్మాసనం స్టే విధించింది.

# 12 ఇండస్ట్రియల్ సిటీలు, 30 లక్షల ఉద్యోగాలు

ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద దేశంలో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలను నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 28,602 కోట్ల పెట్టుబడి పెడుతుందని వివరించారు. తయారీ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలను నిర్మించాలని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పారిశ్రామిక స్మార్ట్ సిటీల ద్వారా ప్రత్యక్షంగా 10 లక్షల మందికి.. పరోక్షంగా 30 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందని వివరించారు. రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడి సామర్థ్యం ఉందని ప్రపంచస్థాయి గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీలను ప్లగ్-ఎన్-ప్లే వాక్-టు-వర్క్ అనే కాన్సెప్ట్‌లతో నిర్మించనున్నట్లు తెలిపారు. అమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్, ఢిల్లీ-ముంబై ఇండస్ట్రియల్ కారిడార్, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లతో సహా 6 పారిశ్రామిక కారిడార్లలో ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈ పారిశ్రామిక ప్రాంతాలు ఏపీలోని ఓర్వకల్, కొప్పర్తి తెలంగాణలోని జహీరాబాద్, ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా, మహారాష్ట్రలోని డిఘి, కేరళలోని పాలక్కాడ్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా, ప్రయాగ్‌రాజ్, బీహార్‌లోని గయా, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్-పాలిలో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. ఇక ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుతో పాటు రూ.6456 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 296 కిలోమీటర్ల పొడవున్న 3 ప్రధాన రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులు దేశంలో రైలు కనెక్టివిటీని భారీగా మెరుగుపరచనున్నాయని కేంద్రం ప్రకటించింది. 2020లో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్‌తో ప్రారంభించిన అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను విస్తరించేందుకు కేబినెట్ ఆమోదించింది. దీని ద్వారా ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీ, రిఫ్రిజిరేటెడ్ వాహనాల, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు సదుపాయాలకు కేంద్రం నిధులు అందించనుంది. ఈశాన్య రాష్ట్రాలలో 62 గిగావాట్ల జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.4,136 కోట్ల ఈక్విటీ మద్దతును ప్రకటించింది.

# వ్యక్తిత్వం ఆధారంగానే పార్టీలో చేరికలు

భర్తీ కాస్త ఆలస్యం అవుతోందని చంద్రబాబు చెప్పారు. దీనిపై కసరత్తు పూర్తి కావొచ్చని.. త్వరలోనే పదవుల నియామకం ఉంటుందని ప్రకటించారు. సీట్ల కేటాయింపులో 3 పార్టీలు ఎలా సమన్వయంతో ముందుకెళ్లాయో.. అలాగే పదవుల పంపకాల్లోనూ సర్దుబాటు ఉంటుందని తెలిపారు. 'అధికారంలోకి వచ్చి 70 రోజులైనా నామినేటెడ్ పదవులు భర్తీ కావడం లేదనే అసంతృప్తి మా నాయకుల్లో కనిపిస్తోంది. కొందరు ఆశావహుల అంచనాలు భారీగా ఉంటున్నాయి. కానీ అందరినీ సంతృప్తి పరిచేలానే నిర్ణయాలు ఉంటాయి. అందరికీ ఉండే విధంగానే రోజులో 24 గంటల సమయమే నాకూ ఉంటుంది. మరో 25 రోజుల్లో అందరికీ శుభవార్త ఉంటుంది.' అని పేర్కొన్నారు.

### వైసీపీకి షాకేనా.?

వైసీపీకి భారీ షాక్ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్సీ పోతుల సునీత ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అటు, రాజ్యసభ ఎంపీగా ఉన్న మోపిదేవి వెంకటరమణ సైతం వైసీపీని వీడనున్నట్లు సమాచారం. ఆయన గురు లేదా శుక్రవారాల్లో పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరతారని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### వారికి చంద్రబాబు క్లాస్

మరోవైపు, బుధవారం కేబినెట్ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో అంతర్గతంగా పలు రాజకీయ అంశాలపై నేతలతో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా క్లాస్ తీసుకున్నట్లు సమాచారం. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు వివాదాస్పదంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని అన్నారు. ఈ మేరకు కొందరి వ్యవహారశైలి పట్ల సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరిద్దరు చేసిన తప్పు వల్ల ప్రభుత్వం చేసే మంచి పక్కకు పోయి చెడ్డ పేరే హైలెట్ అవుతోందని ఆయన అమాత్యులతో అన్నట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల ప్రవర్తన మితిమీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. వంద రోజుల పనితీరుపై మంత్రులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. జనసేన మంత్రుల రిపోర్ట్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందిస్తామని అన్నారు.

# నా పోరాటం ఆగదు

కార్ల ర్యాలీతో బంజారాహిల్స్‌లోని ఆమె నివాసానికి వెళ్లారు. అక్కడ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులను ఉద్దేశించిన కవిత మాట్లాడారు. “నేను ఏ తప్పూ చేయలేదు. ఎప్పటికైనా న్యాయం గెలిచి తీరుతుంది. నేను ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి ఏదో ఒక రోజు నిజమేంటనేది తెలుస్తుంది. ఆ రోజు వరకు నా పోరాటం ఆగదు. కేసీఆర్ నాయకత్వంలో పోరాడతా. ప్రజా క్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తా. ఇక నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటా. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటపడతా అనే నమ్మకం, విశ్వాసం రెండూ నాకు ఉన్నాయి.” అంటూ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తన తండ్రి కేసీఆర్‌ను కలిసేందుకు కవితే స్వయంగా ఎర్రవెల్లిలోనే ఫామ్ హౌస్‌కు వెళ్తోంది.అంతకుముందు ఢిల్లీ ఎయిర్ పోర్టులోనూ జై తెలంగాణ నినాదాలు చేసిన కవిత ఎవరెన్ని కుట్రలు చేసినా ఎప్పటికైనా న్యాయమే గెలిచి తీరుతుందంటూ కామెంట్ చేశారు. కవిత వెంట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆమె భర్త అనిల్‌తో పాటు కుమారుడు కూడా ఉన్నారు. ఆమెను స్వాగతం పలికేందుకు ఢిల్లీతో పాటు ఇక్కడ హైదరాబాద్‌లోనూ భారీగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ఇదిలా ఉంటే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మార్చి 15న హైదరాబాద్‌లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మార్చి 26న కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్నారు. బెయిల్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలం కావటంతో చివరికి హైకోర్టును ఆశ్రయించటంతో ఐదున్నర నెలల తర్వాత కవితకు బెయిల్ వచ్చింది. షరతులతో కూడిన బెయిల్‌ను కవితకు సర్వోన్నత న్యాయస్థానం మంజూరు చేసింది. ప్రొసిజర్స్ అన్ని పూర్తయిన తర్వాత ఆగస్టు 27న రాత్రి సమయంలోనే కవిత జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటికి వచ్చిన సందర్భంలో కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన కుమారుడు, భర్త, అన్నను హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.

# పోలవరంపై కేంద్రం గుడ్ న్యూస్

అమరావతి (ప్రశ్న న్యూస్) 2026-27 మార్చి నెల లోపు పోలవరం పూర్తి చేసేలా కేంద్ర కేబినెట్ షెడ్యూల్ ప్రకటించడాన్ని సీఎం చంద్రబాబు స్వాగతించారు. తొలి డీపీఆర్ ప్రకారం మొత్తం 25,760 కోట్లలో ఇప్పటివరకు విడుదల చేసింది రూ.15,146 కోట్లని చంద్రబాబు తెలిపారు. భూసేకరణ, పునరావాస ప్యాకేజీకి రూ.1,597 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. మిగిలిన 12,157 కోట్లు ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ అనుమతించిందని చంద్రబాబు తెలిపారు. 2024-25 కు 6వేల కోట్లు, 2025-26 కు 6,157 కోట్లు ఇచ్చేలా కేంద్రం షెడ్యూల్ ఇవ్వడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయం నిరాశా నిస్పృహల్లో ఉన్న రాష్ట్రానికి భరోసా నిచ్చేలా కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు సాయంతో పాటు రెండు పారిశ్రామిక కారిడార్లను ప్రకటించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై ప్రదాని మోడీతో పాటు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు జలవనరులశాఖ డైరెక్టర్ సీఆర్ పాటిల్ కు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు మాజీ సీఎం అంజయ్య ఎప్పుడో పునాది వేశారని చంద్రబాబు గుర్తుచేశారు. కాటన్ హయాంలోనే ఈ ప్రాజెక్టు చేపట్టాల్సి ఉన్నా అప్పట్లో బ్రిటన్ పార్లమెంట్ ఒప్పుకోకపోవడం వల్ల ముందుకు సాగలేదన్నారు.

మాజీ సీఎం వైఎస్ హయాంలో కాంట్రాక్టర్లను మార్చి 2009 వరకూ వారిని పనిచేయకుండా అడ్డుపడ్డారని చంద్రబాబు ఆరోపించారు. అప్పట్లో కాలువల్లో మట్టి మాత్రమే చేశారన్నారు. మధ్యలో రోశయ్య కూడా ఏమీ చేయలేదని, ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి సీఎం అయ్యాక టెండర్లు పిలిచారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా దీన్ని గుర్తించిందన్నారు. ఏడు మండలాల కోసం తాను పోరాటం చేసి సాధించానన్నారు. ఆ తర్వాత పోలవరం ప్రాజెక్టును పరుగులు తీయించామన్నారు. ఆ తర్వాత వచ్చిన జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్ ను మార్చి ప్రాజెక్టును అనాథగా మార్చారన్నారు. రెండేళ్ల పాటు ప్రాజెక్టును అస్సలు పట్టించుకోకుండా వదిలేశారన్నారు. 2021 నాటికి ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉండగా వైసీపీ ప్రభుత్వ చర్యలతో కాఫర్ డ్యామ్ డిస్ట్రబ్ చేసి గ్యాప్ 1 కొట్టుకుపోయేలా చేశారన్నారు. దీంతో చరిత్రలో ఎప్పుడూ రానంత నష్టం జరిగిందన్నారు. దీంతో వైసీపీ సర్కార్ కట్టిన గైడ్ బండ్ కూడా కుంగిపోయిందన్నారు. కేంద్రం 8 వేల కోట్లిస్తే 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగతా డబ్బులు మళ్లించుకున్నారని ఆరోపించారు. పోలవరం అథారిటీ కాంట్రాక్టర్ మార్చవద్దని చెప్పినా వినిపించుకోలేదన్నారు. దీని ఫలితాల్ని ఇప్పటికీ అనుభవిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

సాక్షిగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపిచిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు.పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ, తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు. అదే కాకుండా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదని ఆరోపించారు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు.సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తాము గతంలోనే ప్రకటించామని వివరించారు రేవంత్ రెడ్డి. కన్నతల్లిని తపించేలా, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి ఉండాలన్నది తమ అభిమతమని పేర్కొన్నారు. విగ్రహం రూపొందించే బాధ్యతను జేఎన్ టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి అప్పగించామని ప్రకటించారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోబోతున్నామని వేల మందితో పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇది అరుదైన అవకాశమని ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు రేవంత్.

## ఏ నాగరిక సమాజమూ సహించని దారుణం అది

అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై ఇంత మంది రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నా నేరస్థులు ఎక్కడో ఓ చోట స్వేచ్ఛగా విహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. పిటిఐ కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. అంతే కాదు. మహిళలపై అత్యాచార ఘటనల్ని అంతా కలిసి చాలా తొందరగా మరిచిపోతున్నారని, అప్పటి వరకే మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఈ కారణంగానే నేరాలు ఇంకా పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. నేరుగా కాకపోయినా పరోక్షంగా మరి కొన్ని ఘటనలనూ ప్రస్తావించారు ద్రౌపది ముర్ము. ఉత్తరాఖండ్, మహారాష్ట్రలో జరిగిన అత్యాచార ఘటనలపై అసహనం వ్యక్తం చేశారు. మలయాళ ఇండస్ట్రీలో వస్తున్న ఆరోపణలపైనా పరోక్షంగా మాట్లాడారు. ఏ మాత్రం ఆలోచనా శక్తి లేని వాళ్లే మహిళల్ని తక్కువ చేసి చూస్తారని అన్నారు. ఈ విషయంలో సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్ హత్యాచారానికి గురైంది. ఆమె మృతదేహాన్ని గుర్తించిన ఓ జూనియర్ డాక్టర్ అందరికీ సమాచారం ఇచ్చాడు. అప్పటి నుంచి ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. పలు చోట్ల వైద్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. నిందితుడిని ఉరి తీయాలంటూ నినదిస్తున్నారు.

## జన్వాడ ఫాంహౌస్ వద్ద మరోసారి అధికారుల సర్వే

1,210 చదరపు గజాల్లోని 3894 చదరపు అడుగులతో నిర్మించిన ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించారని గత కొన్ని రోజులుగా ఆరోపణలు వస్తున్నాయి. అయితే, ఈ ఫాంహౌస్ తనది కాదని కేటీఆర్ తెలిపారు. ఈ ఫాంహౌస్ తన మిత్రుడిదని, తాను లీజుకు తీసుకున్నానని చెప్పారు.

# అంగన్వాడిలో కలెక్టర్ కూతురు

**ఆసిఫాబాద్** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తమ మూడు సంవత్సరాల కూతురు స్వర ను అంగన్వాడీ కేంద్రానికి పంపి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే దంపతులు ఆదర్శంగా నిలిచారు.ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తన 3 ఏళ్ల కూతురు స్వరాను ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంగన్వాడి స్కూల్ లో చేర్పించారు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో కూర్చుని ఆట వస్తువులతోఆడుకుంటు అంగన్వాడి కేంద్రంలో వండిన భోజనం తింటున్న దృశ్యాలు అందరినీ అలరించాయి. కార్పొరేట్ పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న అనే అక్షర సత్యాన్ని కలెక్టర్ దంపతులు గుర్తించారు. అంగన్వాడీ కేంద్రాల్లో శిశువులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను గుర్తించి ఆదర్శంగా నిలిచారు కలెక్టర్ దంపతులు.

# శ్రీ రామాలయం మహారాజగోపుర ప్రారంభోత్సవ వేడుక

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ఆహ్వానం

**విజయవాడ** అన్నమయ్య జిల్లా గాలివీడులో సెప్టెంబర్ నెల 4,5,6, తేదీలలో ప్రతిష్టాత్మకంగా శ్రీ రామాలయం మహారాజా గోపుర ప్రారంభోత్సవ వేడుకకు శ్రీ రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి సాదరంగా ఆహ్వానించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ వారికి మంత్రి సూచన చేశారు.

# పిహెచ్ సిల్లో ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**కరీంనగర్** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని ఆ దిశగా వైద్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులను వైద్య సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. పలు రికార్డులు పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి గర్భిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సరైన సూచనలు చేయాలని, వైద్యం అందించాలని అన్నారు. మొదటి నుండీ గర్భిణీ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన పెంచుకుని సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యురాలికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వార్డులలో ఏర్పాటు చేసిన టీవీలలో ఆరోగ్యం, అంగన్‌వాడీ సేవలు, సానిటేషన్, డ్రైడే వంటి అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. **మల్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రం సందర్శన** అనంతరం కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు.చిన్నారులను ఆకట్టుకునేలా అంగన్‌వాడీ కేంద్రానికి వేయించిన పేయింటింగ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇదేవిధంగా పేయింటిగ్స్ వేయించాలని, అంగన్‌వాడీ ప్రాథమిక పాఠశాల' బోర్డులను ఏర్పాటు చేయించాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతిని ఆదేశించారు.

ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు, బరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'ఆరోగ్య మహిళ' కార్యక్రమంలో భాగంగా 13 సంవత్సరాలు దాటిన మహిళలు, బాలికల వివరాల నమోదు గురించి అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎంపి డిఓ ప్రభు, ఎంపిఓ పివి. నర్సింహారెడ్డి, కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యురాలు నాజియా పాల్గొన్నారు.




## హిందీపరిశ్రమలో టాలెంట్‌కు
# స్థానం లేదు

### - అలాంటి వారిని తీసి పక్కన పెడతారు - నటి కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు

హిందీ చిత్ర పరిశ్రమలో టాలెంట్‌ను ఎంకరేజ్ చేయరని అంటూ బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. టాలెంట్ ఉన్నవారికి ఇక్కడ ఎలాంటి గుర్తింపు లభించదని ఆరోపించారు. ప్రోత్సహించే వారు కూడా ఉండరన్నారు. నా దృష్టిలో బాలీవుడ్ ఒక నిస్సహాయ ప్రదేశం. ఈ పరిశ్రమకు చెందిన కొంతమంది ప్రముఖ వ్యక్తులు మనకు ఎలాంటి సాయం చేయరు. టాలెంట్‌ని చూసి వారు అసూయ పడతారు. ఎవరైనా టాలెంట్ ఉన్న వ్యక్తులు తమ దృష్టిలో పడితే తప్పకుండా వారి కెరీర్ నాశనం చేయడానికి చూస్తారు. పీఆర్‌లను నియమించి వారిపై దారుణంగా అవాస్తవాలు ప్రచారం చేయిస్తారు. ఇండస్ట్రీ వారిని బహిష్కరించేలా పరిస్థితులు సృష్టిస్తారు' అని కంగనా రనౌత్ ఆరోపించారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. తాను అదే విధమైన పరిస్థితులు ఎదుర్కొన్నానని చెప్పారు.

తనను బహిష్కరించారని పేర్కొన్నారు. 'నా వరకూ నేను మంచి వ్యక్తిని. నా చుట్టూ ఉన్న వారితో మర్యాద పూర్వకంగా నడుచుకుంటా. ఎన్నికల్లోనూ విజయం సాధించా. ఇండస్ట్రీ నుంచి ఎంతో ప్రేమాభిమానం పొందా. దీనిని బట్టి చూస్తే నాతో కొంతమందికి మాత్రమే సమస్య ఉంది. ఆ సమస్య నాలో ఉందా? లేదా వారిలో ఉందా? అనేది వారు కూడా ఒక్కసారి ఆలోచిస్తే మంచిది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాజకీయ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఎమర్జెన్సీ' ఆమె స్వీయ దర్శకత్వంలో తెరకెక్కింది.

సెప్టెంబర్ 6న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆమె తాజాగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తన కెరీర్, బాలీవుడ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో తనపై కుట్ర జరిగిందని చెప్పారు. తన సినిమాల్లో యాక్ట్ చేయొద్దని చాలా మందికి చెప్పారని ఆరోపించారు.

## నిజాలు బయటపెట్టినందుకు
# వేధింపులు

### - మళయాల నటి మిను వెల్లడి



మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదికలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఇప్పటి వరకు లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి 17 కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. గతంలో ఎదురైన చేదు అనుభవాన్ని బయటపెట్టినందుకు తనకు సోషల్ మీడియా వేదికగా బెదిరింపు సందేశాలు వస్తున్నాయని ఓ నటి తెలిపారు. ప్రముఖ నటుడు జయసూర్యతోపాటు ముఖేశ్, మణియన్‌పిళ్ల రాజు, ఇడవేల బాబు వల్ల తాను ఇబ్బందులు ఎదుర్కొన్నా నంటూ నటి మిను మునీర్ ఇటీవల ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విషయం బయపెట్టిన దగ్గరి నుంచి తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయని ఆమె తెలిపారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ విషయం మరో చర్చనీయాంశంగా మారింది. 2013లో ఒక ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నప్పుడు ముఖేశ్, మణియన్‌పిళ్ల రాజు, ఇడవేల బాబు, జయసూర్యలు అసభ్య పదజాలంతో తనను దూషించినట్లు మిను ఇటీవల ఆరోపించారు. అన్నింటినీ తట్టుకొని సినిమా కోసం వర్క్ చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ వారి వేధింపులు మితిమీరాయని వాపోయారు. ఈ సంఘటన వల్ల తాను మానసికంగా ఎంతో కుంగిపోయానన్నారు. మరోవైపు అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్ష పదవికి ప్రముఖ నటుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులున్న మొత్తం పాలక మండలి పదవుల నుంచి వైదొలిగింది. ఈ మేరకు 'అమ్మ ' సంఘం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కమిటీలోని కొంతమంది సభ్యులపైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో నైతిక బాధ్యతగా వీరంతా రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్

### - ప్రభాస్‌పై విక్రమ్ ప్రశంసల వర్షం



ప్రపంచస్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం వరుస విజయాలను అందుకుంటూ రికార్డులు సొంతం చేసుకుంటున్నారు. తాజాగా ప్రభాస్ గురించి కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.'ప్రభాస్ ఇప్పుడు ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్. అతడిని తెలుగు హీరో అనడం సరికాదు' అని విక్రమ్ అన్నారు. మాళవిక మాట్లాడుతూ.. ప్రభాస్‌తో కలిసి నటించే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. భాషపరంగా సినిమా సరిహద్దులను తొలగించారని ప్రశంసించారు. ఆయన నటించిన సినిమాలపై ప్రేక్షకులు చూపే అభిమానం చూస్తే ఆశ్చర్యమేస్తుందని చెప్పారు. ఈ ఏడాది 'కల్కి 2898 ఏడీ'తో భారీ విజయాన్ని అందుకున్న ప్రభాస్.. ప్రస్తుతం వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా 'రాజాసాబ్'. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీని షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత క్లారిటీ ఇచ్చారు. 'ప్రభాస్ పాత్ర చిత్రీకరణ పూర్తయింది. సినిమా షూటింగ్ కూడా కంప్లీటైంది' అని ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కెఎన్) రిప్లై ఇచ్చారు. 'ప్రభాస్ పాత్ర పూర్తయితే సినిమా షూటింగ్ అంతా కంప్లీట్ అయినట్లు కాదు కదా!' అని పేర్కొన్నారు. ప్రస్తుతం దీని చిత్రీకరణ శరవేగంగా జరుగుతోందన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవిక మోహనన్‌తో పాటు

# స్పెషల్ సాంగ్‌లో శ్రియా శరణ్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ స్టార్ కాంపౌండ్ నుంచి ఇప్పటికే కంగువ విడుదలకు ముస్తాబుతోంది. ఈ సినిమా విడుదల కాకముందే సూర్య 44 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు సూర్య. స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. తొలి షెడ్యూల్‌లో భాగంగా అండమాన్ లోని పోర్ట్ ÷-లబెయిర్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు సూర్య, పూజాహెగ్డేపై వచ్చే సాంగ్స్‌ను చిత్రీకరించి నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో సీనియర్ హీరోయిన్ శ్రియా శరణ్ స్పెషల్ సాంగ్‌లో మెరువనుంది. ఊటీ షెడ్యూల్‌లో ఈ పాటను చిత్రీకరించనున్నారట మేకర్స్. ప్రస్తుతం సినిమా షూటింగ్ ఇడుక్కి పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో వస్తోన్న సూర్య 44కు తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా పనిచేస్తున్నాడు. సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని మేకర్స్ 2025 పొంగళ్ కానుకగా రిలీజ్ చేసేందుకు ప్లాన్

## ధైర్యంగా ముందుకు వచ్చిన మహిళలకు
# అండగా నిలవండి

### - సినీనటి ఖుష్బూ పిలుపు



హేమ కమిటీ రిపోర్ట్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. ప్రతి పరిశ్రమలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయంటూ తాజాగా ఆమె ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'మన చిత్ర పరిశ్రమలో మహిళలు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం బాధాకరం. వీటిపై ధైర్యంగా ముందుకు వచ్చిన మహిళలను మెచ్చుకోవాలి. వేధింపులను బయట పెట్టడానికి హేమ కమిటీ రిపోర్ట్ ఎంతో ఉపయోగపడింది. కెరీర్‌లో రాణించాలనుకుంటే వేధింపులు లేదా కమిట్‌మెంట్ ఇవ్వాలని కోరడం లాంటి పరిస్థితులు మహిళలకు అన్ని రంగాల్లోనూ ఎదురవుతున్నాయి. పురుషులకూ ఇలాంటి పరిస్థితులు ఉండొచ్చు. కానీ ఎక్కువగా వేధింపులు ఎదుర్కొనేది స్త్రీలే. ఈ విషయంపై నా కుమార్తెలతోనూ సవివరంగా చర్చించాను. మీరు ఎప్పుడు మాట్లాడారనేది విషయం కాదు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా వచ్చి చెప్పాలి. ఘటన జరిగిన వెంటనే మాట్లాడితే దర్యాప్తునకు సహాయ పడుతుంది. బాధితులకు మన సపోర్ట్ ఎంతో అవసరం. వారి బాధను మనం వినాలి. మానసికంగా వారికి ధైర్యం చెప్పాలి. సమస్య ఎదురైనప్పుడే వారెందుకు మాట్లాడలేదని చాలామంది ప్రశ్నిస్తున్నారు. బయటకు వచ్చి చెప్పే ధైర్యం అందరికీ ఉండదు కదా. తండ్రి వేధింపుల గురించి బయటకు వచ్చి మాట్లాడటానికి ఎందుకు అంత సమయం తీసుకున్నావు? అని చాలామంది గతంలో నన్ను అడిగారు. నిజమే.. నేను ముందే మాట్లాడాల్సింది. ఆ ఘటన కెరీర్ విషయంలో జరిగింది కాదు. నన్ను రక్షించాల్సిన వ్యక్తి నుంచే నేను వేధింపులు ఎదుర్కొన్నా. చాలామంది మహిళలకు కుటుంబం నుంచి సరైన మద్దతు లేదనే విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. చిన్న గ్రామాలకు చెందిన ఎంతోమంది అమ్మాయిలు ఎన్నో ఆశలతో ఇక్కడికి వస్తారు. వారి ఆశలను ఆదిలోనే తుంచేస్తున్నారు. పురుషులందరికీ నేను చెప్పేది ఒక్కటే.. బాధిత మహిళలకు అండగా నిలవండి. మహిళలపై జరుగుతున్న ఈ సంఘటనలపై మీరు కూడా స్పందించాలి. మీ ప్రేమ, మద్దతును వారికి అందజేయండి. గుర్తుంచుకోండి, అందరూ కలిసి ఈ గాయాలు మానేలా చేయగలం. ఈ నివేదిక మనందరిలో మార్పు తీసుకురావాలి' అని ఖుష్బూ తెలిపారు. 'తన భార్యాపిల్లల్ని చిత్రహింసలు పెట్టడం, కన్న కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని జన్మహక్కుగా భావించే వ్యక్తి వల్ల నా తల్లి వైవాహిక బంధంలో ఇబ్బందులు పడింది. ఎనిమిదేళ్ల వయసులోనే నేను లైంగిక వేధింపులు ఎదుర్కొన్నా. ఈ విషయాన్ని చెబితే మా అమ్మ నమ్ముతుందో లేదోనని ఎంతో భయపడ్డాను. ఎందుకంటే.. ఏం జరిగినా తన భర్త దేవుడని నమ్మే మనస్తత్వం ఆమెది. 15 ఏళ్ల వయసులో ఆయనకు ఎదురుతిరగడం మొదలుపెట్టాను.

# గ్రామ పంచాయతీ అక్రమాలు

- ఏజెన్సీ చట్టాలకు తూట్లు
- ఇంటి నిర్మాణానికి డబ్బులిస్తే నే అనుమతులు
- పన్ను వసూళ్లు చేసిన డబ్బులు ఎక్కడకు? వెళ్తున్నాయో వారికే తెలియని అయోమయం
- ఎక్కడా కనపడని వీధి లైట్ల పారిశుద్ధ్య పనులు




**ఏటూరునాగారం(ప్రశ్నన్యూస్)** గ్రామ పంచయతీలో ఏజెన్సీ గ్రామాల్లో ఇంటి నిర్మాణానికి సంబధించిన అనుమతులకు సవాలక్ష ప్రశ్నలు. నాలా కన్వర్షన్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లాంటి ధ్రువపత్రాలు అడిగే పంచాయతీ అధికారులు ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండా ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం నేరం. కానీ సదరు పంచాయతీ అధికారులకు అవి ఏవి పట్టవు. డబ్బులు ఇస్తే చాలు ఏక్కడ అయినా ఇంటి నిర్మాణానికి అనుమతులు వస్తాయి. యదేచ్చగా నిర్మాణం జరుపుకోవచ్చు. పంచాయతీలకు నేరుగా అందిస్తున్న నిధులను స్థానిక పంచాయతి అధికారులు అత్యవసరాల పేరిట అనవసర ఖర్చులకు డ్రా చేస్తూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరుగుతుందని అత్యవసర ఖర్చుల పేరిట తీర్మానాలు లేకుండానే నిధులు డ్రా చేస్తున ఆరోపణలు ఉన్నాయి. నేరుగా అందిస్తున్న నిధులను స్థానిక అధికారులు అత్యవసరాల పేరిట అనవసర ఖర్చులకు డ్రా చేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు.

ఇందుకు కార్యదర్శులు కూడా తోడవడంతో పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం యథేచ్ఛగా సాగిపోతోంది. జిల్లాలోని పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతి యేటా నిధులు విడుదలవుతున్నాయి. ఈ నిధులను గ్రామ పంచాయతీల జనాభా ప్రతిపాదికన విభజించి కార్యదర్శులు కుమ్మక్కై ఎంపీ ఓ సహకారంతో పాలక వర్గం ఆమోదం లేకుండానే నిధులు డ్రా చేసి మింగేస్తున్నారన్న ఆరోపణలు పెద్దఎత్తున విన్పిస్తున్నాయి. పన్ను వసూళ్లకు సంబంధించి ఎవరికి వారే అన్న తీరు వినిపిస్తుంది. గ్రామ పంచాయతీలోని పలు షాపుల విక్రయదారులు నుండి గ్రామా ప్రజల నుండీ వసూలు చేసినా ఇంటి పన్ను షాపులా యాజమానుల నుండి వసూలు చేసిన డబ్బులన్ని కుడా ఎవరికి నచ్చినట్టుగా వారే ఇష్టానుసారంగా వాడుకోవడం జరుగుతుంది. సుమారు 30లక్షల రూపాయలు పన్నుల రూపంలో రాగా వాటికి ఎటువంటి లెక్క లేకుండా సొంత అవసరాలపై వాడుకోవడం జరుగుతుందన్న విమర్శలు ఉన్నాయి. అ డబ్బులు ఎస్ టి ఓ వేయాల్సి ఉంది కానీ తక్కువ డబ్బులు ఎస్ టి ఓ లో జమ చేస్తూ మిగతా సొమ్మంతా అక్రమార్కుల ఖాతాలోకి వెళుతుందని దీనిని అడిగే నాధుడు లేకుండా పోయాడు. ఎండాకాలంలో ప్రభుత్వం నీటి ఎద్దడి తరుపున 5 లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి ఇవ్వడం జరిగింది కానీ అ డబ్బులు ఎక్కడ కూడా వినియోగించకుండా వారి సొంత ఖాతాలోకి మల్లించుకున్నారనీ వీధి దీపాలు, శానిటేషన్ పేరిట గ్రామాల్లో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధుల దుర్వినియోగంలో సింహభాగం అత్యవసర పనులు పేరిట సాగుతున్నట్టు గుర్తించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల పేరిట ప్రతీ నెల తప్పుడు బిల్లులు సృష్టించి నిధులు కాజేస్తున్నట్టు తెలుస్తోంది. గ్రామాల్లో అత్యధికంగా వీధి దీపాల మరమ్మతులు నిర్వహణ పేరిట నిధులు డ్రా అవుతున్నాయి. వాస్తవంగా గ్రామ పంచాయతీల్లో అత్యధిక కాలం ఉండే నాణ్యత కలిగిన వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్న నిబంధలున్నాయి. అతి తక్కువ విద్యుత్‌ను వినియోగించుకునే ఎల్‌ఈడీ బల్బులు వినియోగించాల్సి ఉంది వీటి కాల పరిమితి సగటున 12 నుంచి 18 నెలల గ్యారంటీగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మర మ్మతులు, లైట్లు కాలిపోయే పరిస్థితి ఉండదు. అయినా సర్పంచులు మరమ్మతుల పేరిట నిధులు డ్రా చేయడంలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ నెలకు ఒక్కసారి కూడా జరగకపోయిన ప్రతీ నెల దాని పేరుతో పెద్ద మొత్తంలో నిధులు డ్రా చెయడం జరుగుతోంది

### పర్యవేక్షణ మాత్రం పూర్తిగా కరువైపోయింది.

గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న అంతర్గత ఆడిటింగ్ ప్రక్రియ తూతూ మంత్రంగా మారిందన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రతి ఏటా ఆర్థిక సంవత్సరం ముగిసన వెంటనే ప్రతి పంచాయ తీల్లో నిధులెన్ని.? జరిగిన ఖర్చు ఎంత.? చేపట్టిన అన్ని పనులకు తీర్మానాలు ఉన్నాయా.? లేవా.? ప్రాధాన్యత పరంగా పనులు చేపట్టారా.? పంచాయతీలో కొనుగోలు చేసిన వాటిలో పారదర్శకత ఎంత అనే అంశాలను పరిశీలించి నివేదిక తయారు చేయాల్సి ఉంటుంది. అయితే స్పెషల్ ఆఫీసర్ లు కార్యదర్శులు మండల స్థాయి ఆడిటింగ్ అధికారులను మచ్చిక చేసుకొని అక్రమాలు బయటకు రాకుండా ముడుపులు ముట్ట చెప్పి ఆడిటింగ్‌ను మమ అన్పించేస్తున్నారని, పంచాయతీ రాజ్ శాఖకు చెందిన విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క. డిపిఓ. కలెక్టర్. స్పందించి ఏటూరు నాగారం గ్రామపంచాయతీ పై పూర్తిస్థాయి విచారణ చేయించి ప్రజలకు న్యాయం చేయాలని కుల సంఘాలు ప్రజాసంఘాలు కోరుకుంటున్నారు.

## ఈ నెలాఖరుకే పింఛన్లు పంపిణీ చేయాలి

### - చంద్రబాబు ఆదేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ కేబినెట్ భేటీలో రివర్స్ టెండరింగ్ రద్దు సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు మరో నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు నెలాఖరుకే సెప్టెంబర్ నెల పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం రావడంతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఆగస్టు 31న పింఛన్ తీసుకోవడం వీలుకాకపోతే, సెప్టెంబర్ 2వ తేదీన అందించాలన్నారు. చంద్రబాబు గత నెలలో లబ్ధిదారుల ఇంటికే నేరుగా వెళ్లి పింఛన్ నగదు అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో సీఎం చంద్రబాబు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. సెప్టెంబర్ నెలలోనూ ఏ సమస్యా లేకుండా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 28 విభాగాలలో లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఏప్రిల్ 1 నుంచి రూ.4000 పింఛన్ ఇస్తున్నారు. - వృద్దులు, వితంతువులు, డప్పు కళాకారులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్య కారులు, కళా కారులు, ట్రాన్స్ జెండర్స్ కు రూ.4000 పింఛన్ వస్తోంది. కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ ఇస్తుంది. దీర్ఘ కాలిక వ్యాధులు ఉండే వారికి రూ.15000కి పింఛన్ కాగా, ఈ విభాగంలో మొత్తం 24318 మంది పింఛను పొందుతున్నారు. ఇటీవల సవరించిన పింఛన్లతో ఏపీ ప్రభుత్వంపై ప్రతినెలా రూ.819 కోట్ల అదనపు బారం పడింది. కూటమి ప్రభుత్వం ఒక్క రోజులో పింఛన్ దారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేయనుంది. గతంలో వైసీపీ ప్రభుత్వం నెలకు రూ.1939 కోట్లు పింఛను కోసం ఖర్చు చేసింది. ఏపీలో సచివాలయ ఉద్యోగులతో పింఛను పంపిణీ చేపిస్తున్నారు.

# ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు

- ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలేదు
- యదేచ్ఛగా అక్రమ షెడ్లు, షెటర్లు నిర్మాణాలు,
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- సర్కిల్లో చైన్ మాన్లదే అవినీతి రాజ్యం
- అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోరా.?















**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకోకుండా తమకు కావలసిన పనిని తాము చక్కదిద్దుకుంటూ ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్టు అక్రమ నిర్వహణలకు అక్రమ షెడ్ల కు, షట్టర్ల నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉప్పల్ సర్కిల్లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోకుండా ఉంటున్నారంటే అధికారులకు రాజకీయ నాయకుల అండదండలు ఎంతగానో ఉన్నాయని అర్థమవుతుంది. ప్రజాప్రతినిధులు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల దారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్న పట్టించుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ పనిని తాము కానిచ్చుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల కంటే చైన్ మాన్ ల పెత్తనమే ఎక్కువైపోయిందని ఎక్కడ నిర్మాణం జరుగుతున్న చైన్ మాన్ అక్కడ వాలిపోయి తమకు కావలసిన మామూళ్లు తీసుకొని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూడకుండా పట్టించుకోకుండా ఉంటున్నారంటే ఎంత బాధ్యతారాహిత్యం గా విధులు నిర్వహిస్తున్నారు ఉన్నత అధికారులకే తెలియాలి. ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంత భారీ స్థాయిలో అండదండలు ఉన్నాయో ఉన్నత అధికారులకే తెలియాలి. ఇలాంటి అధికారులపై చర్యలు చేపట్టకుండా రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో ఉప్పల్ సర్కిల్లో యదేచ్ఛగా అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు, అక్రమ షటర్లు, నిర్మిస్తున్నారని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులకు అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే తక్షణమే చర్యలు చేపట్టాలని తెలిపిన ఎమ్మెల్యే మాటలను విలువ చేయకుండా స్థానిక కార్పొరేటర్ల కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారు. ఉప్పల్ భగాయత్ లో అక్రమ షెడ్లు నిర్మిస్తున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఉంటున్నారంటే స్థానిక ప్రజాప్రతినిధులు అండదండలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. హబ్సిగూడ, రామంతాపూర్, చిల్కానగర్, ఉప్పల్ సర్కిల్లో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకుండా మౌనం వహించడం విడ్డూరంగా మారింది. జి ప్లస్ టు అనుమతులు తీసుకొని కమర్షియల్ షెటర్లు నిర్మిస్తున్నారని రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని, ఫిర్యాదులు చేసిన అధికారులలో స్పందన లేకుండా పోయింది. ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అలాంటి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## రీజినల్ రింగ్ రోడ్డుపై సిఎం సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** జూబ్లీహిల్స్ నివాసంలో రీజినల్ రింగ్ రోడ్ (దక్షిణ భాగం) అలైన్‌మెంట్ పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. త్వరగా భూసేకరణ చేయడంతో పాటు, సర్వీస్ రోడ్లనిర్మాణం తదితర అంశాలను సిఎం చర్చించారు. దీనిని ప్రతిష్టాత్మకంగా సిఎం భావిస్తున్నారు. త్వరగా భూసేకరణ ద్వారా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588